

సిమెంట్‌బెంచీలు ఏర్పాటు

నవతెలంగాణ-తిరుమలగిరి

మండల పరిధిలోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రజల సౌకర్యార్థం పాతబస్తీ మెయిన్ బజార్‌లో గ్రామీణ వైద్యుడు దాత ఆలేటి శంకర్ ఆ ప్రాంతంలో రెండు సిమెంటు బెంచీలను ఆ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జలగం రామచంద్రన్‌గౌడ్ దాత ఆలేటి శంకర్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి ఐత శ్రీనివాస్, ట్రెజరర్ డాక్టర్ సురేష్‌కుమార్, లయన్స్ క్లబ్ సభ్యులు కె.లక్ష్మయ్య,ఖాళియా, గ్రామీణ వైద్యుడు ఆలేటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ మండల జనరల్ సెక్రటరీగా సురేందర్

నవతెలంగాణ-చింతలపాలెం

యూత్ కాంగ్రెస్ మండల జనరల్ సెక్రెటరీగా చింతిరాల సురేందర్‌ను ఎన్నుకున్నామని ఆ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు కుక్కడపు మహేష్‌గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మండలవర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డితో కలిసి మాట్లాడారు. ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నాయకత్వంలో మండలంలో కాంగ్రెస్ బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. రానున్న ఎన్నికల్లో ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ, మాలావత్ సామ్య, రాజశేఖర్‌రెడ్డి, వెంకటరెడ్డి, రాజు, నాగేశ్వరరావు, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

అజ్ఞానాన్ని దూరం చేసేది పుస్తక పఠనమే

- విజ్ఞాన కేంద్రాలు నిరుద్యోగులు, విద్యార్థులకు మార్గదర్శకాలు
- మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు
- మునిపంపులలో భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రం భవన నిర్మాణానికి శంకుస్థాపన



నవతెలంగాణ- రామన్నపేట

పుస్తక పఠనం ద్వారా అజ్ఞానం దూరమై విజ్ఞానవంతులు అవ్వడంతో పాటు ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవచ్చునని మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు అన్నారు. శుక్రవారం మండలంలోని మునిపంపుల గ్రామంలో నూతనంగా నిర్మించనున్న భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రం భవన నిర్మాణ పనులకు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్‌తో కలిసి చెరుపల్లి శంకుస్థాపన చేశారు. అంతకుముందు స్థానిక సిపిఐ(ఎం) పార్టీ నాయకులతో కలిసి భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులు, విద్యార్థులకు విజ్ఞాన కేంద్రాలు మార్గదర్శకాలని ఆయన అన్నారు. భగత్ సింగ్ స్మారకంగా విజ్ఞాన కేంద్రం నిర్మించి, గ్రామ యువతకు విద్యా తోడ్పాటునందించడానికి పూనుకోవడం అభినందనీయమన్నారు. యువత పెడదోరని పట్టకుండా సన్మార్గంలో నడవడానికి విద్య, ఉపాధి అవకాశాలు కల్పించడానికి పుస్తకాలు ఎంతో తోడ్పడతాయన్నారు. వర్తమాన పోటీ ప్రపంచంలో శాస్త్ర సాంకేతికతను యువత అలవర్చుకోని ముందుకు పోవాలన్నారు. విజ్ఞాన కేంద్రాన్ని యువత, మహిళలు, విద్యార్థులు గ్రామస్తులు ఉపయోగించుకోవాలన్నారు. భవన నిర్మాణం కోసం విద్యా శ్రేయోభిలాషులు ఆర్థిక చేయుతనివ్వాలని పిలుపునిచ్చారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి మాట్లాడుతూ భగత్ సింగ్ స్ఫూర్తిని కొనసాగించడానికి దేశ స్వాతంత్రోద్యమంలో చిన్న వయసులో ప్రాణాలు అర్పించిన భగత్ సింగ్ స్ఫూర్తితో నిర్మించిన విజ్ఞాన కేంద్రం ద్వారా బహుళ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. విజ్ఞాన కేంద్రం ద్వారా భగత్ సింగ్ స్ఫూర్తిని కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, ఐద్వా మండల కార్యదర్శి జంపాల అండాలు, శాఖ కార్యదర్శి తొలుపునూరి శ్రీనివాస్, విజ్ఞాన కేంద్రం నిర్మాణ కన్వీనర్ తొలుపునూరి చంద్రశేఖర్, నాయకులు ఉంద్రాతి నర్సింహ, ఎండి.ఫైనొద్దిన్, తాళ్ళపల్లి జితేందర్, జోగుల శ్రీనివాస్, భూడిద భిక్షం, జంపాల ఉమాపతి, నోముల రమేష్, శివ కుమార్, జలందర్, సంధ్య, ధనమ్మ, మంగమ్మ పాల్గొన్నారు.



మేత...తినేంత..!

- పశువుల మేతపై పశు సంవర్ధక శాఖ ప్రత్యేక దృష్టి
- పశుగ్రాసాన్ని దిగుమతి చేసుకుంటున్న రైతులు
- వేసవిలో పశువులకు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

నవతెలంగాణ-నల్లగొండ

యాసంగి సీజన్‌లో జిల్లాలో వరి పంటలు సమృద్ధిగా పండటంతో పశువుల మేతకు ఇబ్బంది లేకుండాపోయింది. గతంలో కొడవళ్లతో పంట కోయడంతో కొంత గడ్డి పొలాలకే పరిమితమయ్యేది. ఈ క్రమంలో వేసవి కాలంలో పశువులకు గడ్డి కొరత ఏర్పడేది. ప్రస్తుతం వరి కోత మిషన్లతో కోతలు చేపట్టడం వల్ల ధాన్యంతోపాటు రైతులు వరిగడ్డికీ ప్రాధాన్యమిస్తున్నారు. అంతేకాక యాసంగిలో వరి ఎక్కువగా వేసిన ప్రాంతాల నుంచి పలువురు పశువుల యజమానులు గడ్డి దిగుమతి చేసుకుంటున్నారు. జిల్లా పశు సంవర్థకశాఖ అధికారులు కూడా పశుగ్రాసం నిల్వలపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.

గడ్డిని నిల్వ చేసుకుంటున్నరైతులు...

యాసంగిలో వరి పంటలు కోతకు రావడంతో పశు యజమానులు వరిగడ్డి దిగుమతి చేసుకునేందుకు సిద్ధమవుతున్నారు. జిల్లాలో 2 లక్షల పశువులు, 1.50 లక్షల గేదెలు, 1.55 లక్షల గొర్రెలు, 2 లక్షల పైగా మేకలు ఉన్నట్లు పశు సంవర్ధకశాఖ లెక్కలు చెబుతున్నాయి. వీటి మేత కోసం 6 లక్షల మెట్రిక్ టన్నులు అవసరం ఉండగా జిల్లాలో ఇప్పటి వరకు 6.36 లక్షల మెట్రిక్ టన్నుల వరిగడ్డి లభ్యత ఉన్నట్లు అధికారులు అంచనా వేశారు. యాసంగి సీజన్‌లో సరిపడా నిల్వ చేసుకునేందుకు రైతులు నెల రోజుల ముందు నుంచే గ్రాసాన్ని సమకూర్చుకుంటున్నారు. వరి పంట ఎక్కువగా లేని ప్రాంతాల్లో రైతులు ట్రాక్టర్ల ద్వారా గడ్డిని కొనుగోలు చేసి తరలించుకుంటున్నారు.

వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి...

వేసవిలో పశువులకు వడదెబ్బ తగలకుండా పశు సంవర్ధకశాఖ ముందస్తు చర్యలు చేపట్టింది. గత ఏడాది వేసవిలో పశువులు వడదెబ్బకు ఇబ్బంది పడిన వైనాన్ని గుర్తించి ఆ శాఖ అధికారులు రైతులకు పలు సూచనలు చేస్తున్నారు. సాయంత్రం పశువులు ఇంటికి రాగానే నీటితోపాటు కుడితి తాగేలా చూడాలని సూచిస్తున్నారు. ఉదయం 11 గంటల వరకే మేతకు వెళ్లిన వాటిని ఇంటికి తీసుకురావాలని, తర్వాత సాయంత్రం మేతకు తీసుకెళ్లవచ్చని సూచిస్తున్నారు.

అందుబాటులో గడ్డి విత్తనాలు..

రైతులు యాసంగిలో గడ్డి విత్తనాలు వేసేందుకు రెడీ అవుతున్నారు. ఇందుకోసం ఆ శాఖ గడ్డి విత్తనాలను అందుబాటులో ఉంచింది. కొందరు రైతులు కోతలు పూర్తయిన ప్రాంతాల్లో పిల్లిపెసర, జనుము, గడ్డి విత్తనాలను చేలల్లో చల్లారు.

పుష్కలంగా గడ్డి...



రామకృష్ణగౌడ్ (రైతు, కాకుల కొండారం)

ఎండాకాలం అయినా వరిగడ్డి బాగానే దొరుకుతుంది. బీడు భూ ముల్లో గేదెలను మేపుతున్నాం. సుబాబుల్ వేసిన భూముల్లో పచ్చగడ్డి బాగానే ఉంది. చెరువుల పక్కన మేత దొరుకుతుంది. ఇప్పటికే వరిగడ్డి నిల్వ చేసుకున్నాం.

కొరత లేకుండా చూస్తున్నాం...

యాదగిరి (జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి)

జిల్లాలో గడ్డి కొరత లేకుండా చూస్తున్నాం. తక్కువ విస్తీర్ణంలో వరి సాగు చేసినా సరిపడా గడ్డి అందుబాటులో ఉంది. రైతులకు గడ్డి విత్తనాలు కూడా పంపిణీ చేశాం. అవసరం అయితే మా శాఖకు తెలియజేస్తే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తాం.



ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

- అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు



నవతెలంగాణ-నిడమనూరు

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండలంలోని ఉట్కూరు గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అయాన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కాంటాలని పూర్తి చెసి ట్రక్కుల ద్వారా మిల్లులకు సప్లై చేయాలన్నారు. గన్ని బస్తాల కొరత లేకుండా ఏర్పాట్లు చేసి రైతులకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షం వస్తున్నందున ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకునేలా రైతులకి అవగాహన కల్పించాలని కోరారు. ఆయన వెంట తహశీల్దార్ హెచ్. ప్రమీల, సర్పంచ్ నర్సింగ్, విజయ్ కుమార్, మాజీ ఎంపీటీసీ కేశాబోయిన జనయ్యి గౌడ్ తదితరులున్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ప్రజల కంటి చూపు మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఏపీ.లింగోటం గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడలేని విధంగా సంక్షేమ పథకాలను కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మెన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, ఆ గ్రామ సర్పంచ్ నూకల శంకర్, ఎంపీటీసీ బొక్క కనకమ్మ భూపాల్‌రెడ్డి, మండల వైద్యాధికారి సారా సుల్తానా, క్షేత్రస్థాయి వైద్య అధికారి బడుగు శ్రీరాములు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్‌రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయండి

ఆర్టీసీ బస్ స్టాండ్ కాంప్లెక్స్ ఆవరణలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి యుద్ధ ప్రాతిపదికన యాక్షన్ ప్లాన్ సిద్ధం చెయ్యాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆర్టీసీ అధికారులను ఆదేశించారు.. శుక్రవారం నార్కట్‌పల్లి క్యాంప్ కార్యాలయంలో ఆర్టీసీ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12 పొడుగు 10 వెడల్పు పరిమాణంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించే విధంగా ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. ప్రస్తుతం డిపో మేనేజర్ కార్యాలయం వెనుక భాగంలో పాత డిపో కార్యాలయం ఉన్న స్థలంలో మొత్తం 30 షాపులు నిర్మాణం చేపట్టడానికి అవకాశం ఉందని ఇన్‌చార్జి డిపో మేనేజర్ వెంకటమ్మ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మెన్ రేగట్టే మల్లికార్జున్‌రెడ్డి, స్థానిక ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, ఇంజనీర్ పాల్గొన్నారు.

నేడు మాలి పురుషోత్తమరెడ్డి రెండవ వర్ధంతి



నవతెలంగాణ-నల్లగొండ

సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మాలి పురుషోత్తంరెడ్డి రెండో వర్ధంతి మే 6 శనివారం ఉదయం 10 గంటలకు సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయం దొడ్డి కొమరయ్య భవన్‌లో నిర్వహిస్తున్నట్టు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న పార్టీ బాధ్యులు అందరూ సకాలంలో హాజరుకావాలని కోరారు.



కాళేశ్వరం కాలువ ద్వారా పెంచికల పహాడ్ ఊర చెరువు నింపాలి

నవతెలంగాణ- భువనగిరిరూరల్

మండలపరిధిలోని బస్వాపురం ప్రాజెక్టు నుండి పెంచికల్ పహాడ్ గ్రామం మీదుగా నారాయణపురం వరకు వెళ్తున్న కాళేశ్వరం కాలువకు కృష్ణాపురం దగ్గర తూము ఏర్పాటు చేసి పెంచికల్ పహాడ్ ఊర చెరువును నింపాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ కోరారు. శుక్రవారం మండల పరిధిలోని పెంచుకల పహాడ్ గ్రామంలో ఆ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో కాల్వను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంచికల పహాడ్ వీర చెరువు నింపి రైతుల కోసం 500 ఎకరాలపైగా సాగు భూమికి నీరు అందించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి దయ్యాల నరసింహ, గ్రామ సర్పంచ్ సిలువేరు పుష్ప ఎల్లయ్య, ఉప సర్పంచ్ గడ్డం కొండల్ రెడ్డి, ఏఐకేఎం జిల్లా నాయకులు చిన్నం సత్యనారాయణ, గ్రామ శాఖ కార్యదర్శి సుబ్బురు పోశయ్య పాల్గొన్నారు.

చేనేత వస్త్రాలను ప్రోత్సహించాలి

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్

మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే చేనేత హస్తకళా వస్త్రాలను అందరూ ప్రోత్సహించాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో ఏర్పాటుచేసిన కళా సంస్కృతి చేనేత వస్త్ర ప్రదర్శన హస్త కళామేళాను ఆయన ప్రారంభించి మాట్లాడారు. చేనేత హస్త కళా నైపుణ్యానికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉందన్నారు. ఆ కలను అంతరించిపోకుండా చేనేతకు చేయూతను అందించి ప్రోత్సహించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. అనంతరం నిర్వాహకులు లక్ష్మణ్, కార్తీక్ మాట్లాడుతూ నేటి నుండి ఈ నెల 17వ తారీకు వరకు అమ్మకం, ప్రదర్శన అందుబాటులో ఉంటుందని తెలిపారు.



ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కందుల చంద్రశేఖర్, కోట మధు, షేక్‌మదార్, ఖాజామోయినుద్దీన్, శ్రావణ్,డాక్టర్ బ్రహ్మం, గంధంపాండు తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం నియోజకవర్గ అధ్యక్షునిగా మార్కండేయ



నవతెలంగాణ-నేరేడుచర్ల

పద్మశాలి సంఘం హుజూర్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షులుగా గుర్రం మార్కండేయను ఆ సంఘం నాయకులు శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అమట్టపల్లి పద్మశాలి నిత్యాన్నదాన సత్రంలో సూర్యాపేట జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు అప్పం శ్రీనివాసరావు సమక్షంలో ఎన్నిక నిర్వహించారు. పద్మశాలీ హుజూర్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షులుగా నేరేడుచర్ల వాస్తవ్యుడు గుర్రం మార్కండేయ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మార్కండేయ మాట్లాడుతూ తన నియమాకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులకు, కులపెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. సంఘం బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా కోశాధికారి కొంగరి నర్సింహారావు, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మిట్టకోల యుగంధర్, నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు చిన్నం వీరమల్లు, జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ జెడ్పీటీసీ ముషం నర్సింహ, మట్టపల్లి దేవాలయ కమిటీ సభ్యుడు గోలి శ్రీనివాస్, మట్టపల్లి నిత్యాన్నదాన సత్ర కమిటీ అధ్యక్షుడు నామని కుమారస్వామి, గౌరవాధ్యక్షుడు జల్లా సత్తయ్య, నేరేడుచర్ల పద్మశాలీ సంఘం అధ్యక్షుడు పిల్లలమర్రి పుల్లారావు, మేళ్లచెర్వు పద్మశాలి సంఘం అధ్యక్షుడు జిల్లా సోమలయ్య పాల్గొన్నారు.



తప్పుడు రిపోర్ట్ ఇచ్చిన పిల్లల ఆస్పత్రి

- ఆందోళన చేసిన బాధిత కుటుంబం

నవతెలంగాణ-మిర్యాలగూడ

తప్పుడు రిపోర్ట్ ఇచ్చి బాలుడి పరిస్థితి విషమంగా ఉందని చిన్న పిల్లల ఆస్పత్రి నిర్వాహకులు బాలుడిని హైదరాబాద్‌కు తరలించగా అక్కడ రిపోర్టు నార్మల్గా ఉండడంతో బాధిత కుటుంబ సభ్యులు శుక్రవారం ఆస్పత్రి ఎదుట ఆందోళన దిగారు. తిరుమలగిరి సాగర్ మండలం సపవత్ తండాకు చెందిన మధు కార్తీక్(2)ను ఏప్రిల్ 29 న స్వల్ప జ్వరంతో ఉండడంతో మిర్యాలగూడ పట్టణంలోని డాక్టర్ కాలనీలో ఉన్న స్టార్ పిల్లల ఆస్పత్రిలో తల్లిదండ్రులు జాయిన్ చేశారు. పరీక్షించిన వైద్యులు టైఫాయిడ్ మలేరియా ఉన్నట్టు రిపోర్టు ఇచ్చారు. పరిస్థితి విషమంగా ఉందని హైదరాబాద్‌కు తరలించాలని భయపెట్టారు. దీంతో ఆ బాలుడు తల్లిదండ్రులు హైదరాబాద్‌కు తీసుకెళ్లి ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చేర్పించి పరీక్షించగా నెగిటివ్ రిపోర్టు వచ్చింది. దీంతో ఆగ్రహించిన బాధిత కుటుంబ సభ్యులు శుక్రవారం ఆస్పత్రి ఎదుట ఆందోళనకు దిగారు. తప్పుడు రిపోర్ట్ ఇచ్చి పిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతున్నట్లు ఆరోపించారు. వైద్యశాలపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.



ఘనంగా ఎరుకల నాంచారమ్మ జాతర

నవ తెలంగాణ -భూదాన్ పోచంపల్లి

మండలంలోని పిల్లాయిపల్లి గ్రామంలో ఎరుకుల నాంచారమ్మ జాతరను శుక్రవారం ప్రభుత్వం అధికారంగా నిర్వహించింది. రాష్ట్ర నలుమూలల నుండి అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులుతరలివచ్చారు. కలెక్టర్ ప్రమీల సత్పతి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మెన్ కుతాడి రాములు వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మీరా భాయ్, ఎంపీడీవో బాలశంకర్ ,ఆర్ ఐ వెంకట్ రెడ్డి, గ్రామ సర్పంచ్ అందేల హరీష్ యాదవ్, ఉపసర్పంచ్ సతీష్ చారి,జిల్లా అధ్యక్షులు కుతాడి సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దపురం గోపాల్ ,గ్రామ శాఖ కుతడి యాదగిరి,మహేష్,భాస్కర్,వెంకటేష్, చింతల యువసేన నాయకులు వాళ్లపు విజయ్,అడ్వకేట్ సామ రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండ ఎర్రజెండా

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గసభ్యులు వెంకటేశ్వర్‌రావు



నవతెలంగాణ-గరిడేపల్లి

పేదలకు అండ ఎర్రజెండా అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేదరమట్ల వెంకటేశ్వరరావు అన్నారు. మేడే వారోత్సవాల సందర్భంగా మండలపరిధిలోని కోనాయిగూడెం కట్టవారిగూడెం గ్రామంలో శుక్రవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో మేడే కార్యక్రమం నిర్వహించారు. మేడే జెండాను ఆ పార్టీ మండలకార్యదర్శి యాకుబ్ ఆవిష్కరించారు. బస్‌షెల్టర్ నిర్మాణపనులకు వెంకటేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పోరాడి సాధించుకున్న హక్కులను మోడీ ప్రభుత్వం కాలరాస్తుందని విమర్శించారు. దేశంలో మోడీ సర్కారు కులం పేరుతో, మతం పేరుతో కార్మిక వర్గాన్ని చీల్చుతుందన్నారు. ఈ పరిస్థితుల్లో కార్మికులు, కష్టజీవులు, రైతాంగం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. గ్రామంలో మేదరమట్ల సీతారామయ్య జ్ఞాపకార్థం ప్రయాణికుల కోసం బస్‌షెల్టర్ నిర్మాణం చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. దీని నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, సీపీఐ(ఎం) కోదాడ పట్టణ కార్యదర్శులు ముత్యాలు,డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బోయిల నవీన్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నందిగామ సైదులు,కేవీపీఎస్ జిల్లా కమిటీసభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు యానాల సోమయ్య,దోసపాటిభిక్షం, పఠాన్, మహబూబ్ అలీ, మీసాల మట్టయ్య, గ్రామ కార్యదర్శి గూడెం లక్ష్మయ్య, మీసాల సైదులు, మీసాల శ్రీను, గూడెం మట్టయ్య,ధనమూర్తి,రాయిరాల శ్రీనివాస్, సీపీఐ(ఎం) గ్రామ నాయకులు అంబటి భిక్షం,బొడ్డుపల్లి లక్ష్మయ్య, సైదిరెడ్డి, కొక్కిరేణి మాజీ సర్పంచ్ రావులపెంట వెంకన్న, పెద్దభాషయ్య, మేనమ్మ, వీరయ్య, చిన్నసైదులు,నిడిగొండ శంభయ్య పాల్గొన్నారు.

నేడు హజ్ యాత్రికులకు శిక్షణా తరగతులు

నవతెలంగాణ-మిర్యాలగూడ

హజ్ సొసైటీ ఆధ్వర్యంలో ఈనెల 6న(శనివారం) మిర్యాలగూడ పట్టణంలోని మస్జిద్ ఏ అరాఫత్‌లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పవిత్ర హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులకు శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు హజ్ సొసైటీ జనరల్ సెక్రెటరీ ఎండీ.ఆర్షద్‌ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మిర్యాలగూడ పట్టణ పరిసర ప్రాంతాలకు చెందిన హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులు శిక్షణ తరగతులకు హాజరుకావాలని కోరారు. శిక్షణ తరగతులకు హజ్రత్ మౌలానా మగ్దూం సహాబ్ అధ్యక్షత వహిస్తారని, ముఖ్య అతిథిగా కొరటాలకు చెందిన హజ్రత్ ముఫ్తీ మజారుద్దీన్ సహాబ్ ఖాస్మి, సూర్యాపేట జిల్లా కేంద్రం చెందిన హజరత్ మౌలానా అతర్ సహాబ్ మజ్ హీరి, మిర్యాలగూడ పట్టణానికి చెందిన హజరత్ మౌలానా వలివుల్లా సాహబ్, ముఫ్తీ ఇమ్రాన్ సాహబ్ శిక్షణ తరగతులకు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 9391112541 నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.

నేడు విద్యుత్ వినియోగదారుల ప్రత్యేక వేదిక


నవతెలంగాణ-నకిరేకల్

ఈనెల 6న విద్యుత్ వినియోగదారుల సమస్యలపై విద్యుత్ ఉపకేంద్రం కార్యాలయంలో వేదిక నిర్వహించనున్నట్లు ట్రాన్స్ కో ఏడీఈ శ్రీకాంత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ వినియోగదారులు వారి దీర్ఘకాలిక విద్యుత్ సమస్యలను పరిష్కరించుకోవలన్నారు. సమస్యల పరిష్కారానికి కోర్టుకు హాజరయ్యే వారు ఆధార్ కార్డు, కరెంటు బిల్లును తీసుకురావాలని కోరారు. ఉదయం 11:30 నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు జరిగే ఈ కార్యక్రమాన్ని నకిరేకల్ సబ్ డివిజన్ పరిధిలో గల నకిరేకల్, కట్టంగూరు, కేతపల్లి, శాలిగౌరారం వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

నెలాఖరులోగా పనులు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



మన ఊరు - మన బడి, మన బస్తీ - మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలల్లో మొదటి విడత చేపట్టిన పనులను మే నెలాఖరులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ టీ.వినయ్‌కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఉదయాదిత్య భవన్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బుగుప్తాతో కలిసి పీఆర్, ఆం అండ్‌బీ, ఆర్‌డబ్ల్యూఎస్, విద్య, మౌలిక వసతులశాఖ ఈఈలు, డీఈలు, ఏఈలు, ఎంఈఓలు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో మన ఊరు - మన బడి, మన బస్తీ - మన బడి కార్యక్రమం కింద ఎంపిక చేసిన పాఠశాల ల్లో పనుల పై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో మొదటి విడత ఎంపిక చేసిన 517 పాఠశాలల్లో 32 పాఠశాలలు మాత్రమే పనులు పూర్తి చేసి ప్రారంభించడం జరిగిందని, చిన్న చిన్న పనులు పెండింగ్ ఉంటే త్వరగా పూర్తి చేసి ప్రజా ప్రతినిధులను సంప్రదించి మిగతా పాఠశాలలు అన్ని కూడా ప్రారంభించాలన్నారు. మండలాల వారీగా జిల్లా కలెక్టర్ పనులు సమీక్షించి ఆయా ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. 30 పా టశాలల్లో పెయింటింగ్ పనులు పెండింగ్‌లో ఉన్నాయని, పెయింటింగ్ పనులు పూర్తి చేసి పాఠశాలలు ప్రారంభం చేయాలని చెప్పారు. కొన్ని పాఠశాలల్లో మొదలు పెట్టిన పనులు పురోగతి లేదని, వెంటనే ప్రతి పాఠశాలలో ప్రతి రోజు పనులు జరగాలని ఆదేశించారు. 30 లక్షలలోపు పనులు పాఠశాల యాజమాన్య కమిటీలు త్వరగా పూర్తి చేయాలని, 30 లక్షల పై బడి ఉన్న పనులు టెండర్ పూర్తి కానివి వుంటే వెంటనే పూర్తి చేయాలని సూచించారు. ఈజీఎస్ కాంపోనెంట్ కింద చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ

జిల్లాలోని తిప్పర్తి మండలం వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ఏర్పాటు చేసిన పీఏసీఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి శుక్రవారం తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం పరిమాణం ఎంత వుంది ఎంత పరిమాణంలో కొనుగోలు చేశారు. ట్యాబ్ ఎంట్రీ,చెల్లింపులు అడిగి తెలుసుకున్నారు. ధాన్యం రవాణాకు లారీలు వస్తున్నాయా, తదితర విషయాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. తేమ శాతం, నాణ్యత ప్రమాణాలు పరిశీలించి ధాన్యం తూకం వేసి మిల్లులకు పంపించాలని ఆదేశించారు. ఏ.దుప్పలపల్లిలో సాయి వెంకటేశ్వర రైస్ మిల్లును తనిఖీ చేసి సెంటర్ నుండి రవాణా చేసిన ధాన్యం అన్ లోడింగ్ పరిశీలించారు. అన్ లోడింగ్ పాయింట్ అదనంగా ఏర్పాటు చేసి హమాలీలను పెంచి ధాన్యం త్వరితంగా అన్ లోడింగ్ చేసుకోవాలని మిల్లు యజమానిని ఆదేశించారు. ఆయన వెంట జిల్లా పౌర సరఫరాల డీఎం నాగేశ్వరరావు, జిల్లా ఇన్‌చార్జి సహకార అధికారి శ్రీనివాస్, తహశీల్దార్ కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనాలి

- రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-మునుగోడు



అకాల వర్షానికి కొనుగోలు కేంద్రాలలో తడిచిన ధాన్యంను ఎలాంటి షరతులు లేకుండా ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని గూడపూర్, సింగారం, కచలాపురం, పలివెల గ్రామాలలో పీఏసీఎస్, ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. ధాన్యం కొనుగోలు కేంద్రానికి రైతులు తెచ్చిన ధాన్యం అకాల వర్షాల కారణంగా తడిసిన మొలకెత్తిన కలర్ మారిన ప్రభుత్వమే బాధ్యత వహించి ప్రభుత్వ మద్దతు ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరారు. ధాన్యం కొనుగోలు సమయంలో వేసే తూకాలంలో ప్రభుత్వం నిబంధనలను పాటించకుండా అదనపు తూకాలను వేస్తున్నారని మండిపడ్డారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే గోన సంచులు పాతవి కాకుండా కొత్త గోన సంచులను తీసుకురావాలని నిర్వాహకులకు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు తీసుకున్న భూమి లీజు ఖర్చులను రైతుల వద్ద బస్తకు రూపాయి చొప్పున వసూలు చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు సర్పంచ్, సీపీఐ(ఎం) మండల నాయకులు మిర్యాల వెంకన్న, మండల కార్యదర్శి మిర్యాల భరత్, సహాయ కార్యదర్శి వరికుప్పల ముత్యాలు, యాసరాని శ్రీను, వేముల లింగస్వామి, చివర్ల వీరమల్లు, సాగర్ల మల్లేష్, కొంక రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధంకావాలి

చండూరు : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక మతోన్మాద విధానాలపై ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం సీపీఐ(ఎం) అంతంపేట గ్రామశాఖ సమావేశం టీ.సైదులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 చట్టాలను రద్దు చేస్తూ 4 లేబర్ కోడ్స్ తెచ్చికార్పొరేట్ విధానాలకు అనుకూలంగా వ్యవహరిస్తుందని ఆ రోపించారు. మతోన్మాద విధానాలను పాఠ్యాంశాల్లో చెప్పించి స్వాతంత్ర పోరాట యోధుల చరిత్రను కనుమరుగు చేస్తుందని విమర్శించారు. దేశంలో నిత్యవసర వస్తువుల ధరలు అదుపు చేయడంలో విఫలమైందని అన్నారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని రైతు వ్యతిరేక చర్యలను మానుకోవాలని డిమాండ్ చేశారు. బీజేపీ మతోన్మాద విధానాలపై ప్రజలను చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు యాదయ్య, శ్రీశైలం, నరసింహ, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.



ప్రజల ఆకలీ తీర్చేవాడే రైతు

- వ్యవసాయ న్యాయ సలహా, సహాయ కేంద్రంను సద్వినియోగించుకోవాలి
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.నాగరాజు

నవతెలంగాణ-మునుగోడు

రైతు అంటే మట్టిని చేదిమి ఆహారంగా మార్చి ప్రజలందరి ఆకలి తీర్చేవాడు రైతు అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.నాగరాజు అన్నారు. శుక్రవారం జిల్లా న్యాయసేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలంలోని రైతులకు వ్యవసాయ న్యాయ సలహా కేంద్రం, న్యాయ సలహాలు, సూచనలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సీనియర్ సివిల్ జడ్జి డీవీఆర్. తేజో కార్తీక్, నల్లగొండ న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి బీ.దీప్తి, జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ ప్రిన్సిపాల్ కే.శిరీష, జిల్లా సాంకేతిక సహాయ వ్యవసాయ అధికారి హుస్సేన్‌బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం. నాగరాజు మాట్లాడుతూ కాలానికి అనుగుణంగా పంటలను ఎన్నుకోని వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకొని, నీటి ఆధారిత పంటలు కాకుండా నీరు లేకుండా పండించే పంటలు. కాలానికి అనుగుణంగా పండే పంట మార్పిడి ఎన్నుకొని సాగు చేయాలని సూచించారు. పంట వేసినప్పటి నుండి పురుగు మందులు వేసి పంటలు పండిస్తున్నారన్నారు .ప్రతి మండలానికి నలుగురు పారా మెడికల్ వ్యవసాయ అధికారులు ఉంటారని, ఎలాంటి పంటలైన ఏ విధంగా పండించాలి, తెగుళ్లకు ఎలాంటి మందులను తీసుకోవాలో వాటి పరిష్కారానికి అందుబాటులో పార లీగల్ వాలంటీర్ మీకు న్యాయపరమైన సలహాలు సూచనలు అందిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ అధికారి ఎల్లయ్య, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, మండలం ఎంపీఓ, చండూరు మండల వ్యవసాయ అధికారి, ఎంపీపీ కర్నాటి స్వామి, సర్పంచ్ మిర్యాల వెంకన్న, మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచులు, రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్లు, పారా లీగల్ వాలంటీర్లు, రైతులు, ఏఈఓ లు తదితరులు పాల్గొన్నారు.

మోటార్ సైకిల్స్ ఇవ్వాలి

- చినపాక లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-చండూరు



భవన నిర్మాణ కార్మికులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2022 మార్చిలో జరిగిన అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో మోటార్ సైకిల్స్ ఇస్తానన్న హామీని వెంటనే అమలు చేయాలని, లేదంటే రాష్ట్రవ్యాప్త పోరాటం తప్పదని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) జిల్లా కార్యదర్శి చినపాక లక్ష్మీనారాయణ హెచ్చరించారు. శుక్రవారం తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ అంతంపేట గ్రామ కమిటీ సమావేశం బీ. సైదులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు గత అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో వెల్ఫేర్ బోర్డు కార్డు ఉన్న కార్మికుల అందరికీ మోటార్ సైకిల్ ఇస్తామని ఆర్థిక మంత్రి టీ. హరీష్ రావు ప్రకటించారు. మే 1న లక్ష మోటార్ సైకిల్ ఇస్తామని కార్మిక శాఖ మంత్రి సి హెచ్.మల్లారెడ్డి కూడా ప్రకటించారు. 9 నెలలు గడిచిన నేటికి ఎలాంటి విధి విధానాలురూపొందించలేదని, వెంటనే మోటార్ సైకిల్స్ ఇవ్వాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న 54 వేల క్లెయిమ్స్ వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రమాద మరణాలు సహజ మరణాలు, వివాహ, ప్రసూతి కానుకలు ఇతర బెనిఫిట్స్‌కి ఇచ్చే నష్టపరిహారం పెంచాలని కోరారు. ఏ సమస్య పరిష్కరించాలని లేబర్ ఆఫీస్ కి వెళ్ళిన ఖాళీ పోస్టులు ఉన్నాయని పని భారం పెరిగిందని అధికారులు అంటున్నారని అందుకే ఖాళీగా ఉన్న ఏఎల్ఓ, ఏసీఎల్, డీసీఎల్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అంతర్రాష్ట్ర వలస కార్మికుల చట్టం ప్రకారం కార్మికుల పేర్లు నమోదు చేయాలని గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, నాయకులు గూడపు నరసింహ,ఎం యాదయ్య, సి హెచ్.కృష్ణయ్య, మాడుగుల యాదయ్య, రామచంద్రు, ఏ.కృష్ణయ్య మహేష్, హనుమంత్, తదితరులు పాల్గొన్నారు.

సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ




వీఓఏలు చేస్తున్న నిరవధిక సమ్మె శుక్రవారం 19వ రోజుకు చేరుకుంది. నిరవధిక సమ్మెకు ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలబోయిన వరలక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శి, వేములపల్లి వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీఓఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, వారి న్యాయమైన డిమాండ్లను అమలుపరచాలన్నారు. సమ్మెకు ఐద్వా వీవోఏలకు పూర్తి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ టౌన్ సహాయ కార్యదర్శి ఎస్కె.కరిమ, వీవోఏలు తదితరులు పాల్గొన్నారు.

పిల్లలపై లైంగిక దాడులను నివారించాలి

- భరోసా సెంటర్స్ రాష్ట్ర టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ మమత రఘువీర్

నవతెలంగాణ-నల్లగొండ



మానవ అక్రమ రవాణా, పిల్లలపై లైంగిక దాడులను నివారించాలని భరోసా సెంటర్స్ రాష్ట్ర టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ మమత అన్నారు. శుక్రవారం పట్టణంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉమెన్ సేఫ్టీ వింగ్, భరోసా సెంటర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒక్క రోజు శిక్షణా కార్యక్రమానికి ఉమెన్ సేఫ్టీ వింగ్ అడిషనల్ ఎస్పీ అశోక్, మమత రఘువీర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మమత రఘువీర్ మాట్లాడారు. పోక్సో, రేప్ కేసులలో బాధిత మహిళల పట్ల దర్యాప్తు విధానంలో తీసుకోవలసిన జాగ్రత్తలు పట్ల మహిళా రిసెప్షన్ అధికారులకు, రైటర్స్, దర్యాప్తు అధికారులకు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేసి అధికారులకు అవగాహన కల్పించారు. దేశంలోనే మొదటిసారిగా రాష్ట్ర పోలీసు మహిళ అండ్ చైల్డ్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో బరోసా సెంటర్‌ను ఏర్పాటు చేశారని తెలిపారు. వేదింపులు, హత్యాచారం, నిరాదరణకు గురైన బాధిత మహిళలకు, పిల్లలకు,ఒకే చోట మెడికల్, న్యాయసలహా, వైద్యం, కౌన్సిలింగ్, సైకాలజిస్ట్ ఇలా అన్ని సౌకర్యాలు ఒకే చోట కల్పిస్తూ తెలంగాణ పోలీసు ఏర్పాటు చేసిందన్నారు. సఖి, లాంటి ఆర్గనైజేషన్స్ తో సమన్వయంతో పని చేస్తూ బాధితులకు సెల్టర్ సైతం ఇస్తున్నామని తెలిపారు. ఉమెన్ సేఫ్టీ వింగ్ అడిషనల్ ఎస్పీ అశోక్ మాట్లాడుతూ మహిళల రక్షణగా, పిల్లల పై లైంగిక దాడుల నివారణ, నిరాదరణకు, దాడులకు గురైన మహిళలకు, పిల్లకు అండగా ఉండడం లక్ష్యంగా పోలీసుశాఖ, బరోసా సెంటర్స్ పనిచేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ డీఎస్పీ నరసింహరెడ్డి, మిర్యాలగూడ డీఎస్పీ వెంకటగిరి, షి టీమ్ ఇన్‌చార్జి రాజశేఖర్ గౌడ్, సీఐలు, ఎస్సైలు, మహిళా రిసెప్షన్ అధికారులకు,స్టేషన్ రైటర్స్, భరోసా సెంటర్ కోఆర్డినేటర్ నళిని, సిబ్బంది పాల్గొన్నారు.

లస్కర్లకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

నవతెలంగాణ-నల్లగొండ

లస్కర్లకు రావలసిన మూడు నుండి ఆరు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, మండల కన్వీనర్ పోలే సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నల్లగొండ ఎస్ఎల్బీసీ (డి 37) కాలువపై డీఈ మనోహర్ రెడ్డి ఆరుగురు లస్కర్లను నియమించి కాంటాక్ట్ చేత రెండు నెలల వేతనాలు ఇప్పించి తదుపరి వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కాంట్రాక్టర్ దామోదర్‌రెడ్డి, డీఈ మనోహర్‌రెడ్డిల మధ్య ఉన్న విభేదాల కారణంగా లస్కర్లకు వేతనాలు ఇవ్వకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. నీటిపారుదులశాఖ ఎస్ఈ కి వీరిపై దరఖాస్తు ఇచ్చినప్పటికీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తక్షణమే చీఫ్ ఇంజనీర్ నీటిపారుదల శాఖ అధికారి జోక్యం చేసుకొని డీ37 పై పనిచేసిన లస్కర్లకు కాంట్రాక్టర్ల ద్వారా వేతనాలు ఇప్పించాలని, లేనియెడల అధికారులపై లేబర్ ఆఫీసులో కేసు వేస్తామని హెచ్చరించారు.

బూతులు తిట్టిన మనోహర్‌రెడ్డి పై చర్యలు తీసుకోవాలి

వేతనాలు ఇప్పించాలని డీఈ మనోహర్‌రెడ్డి దగ్గరికి వెళ్లిన బొప్పని యాదయ్య, అతని భార్య బొప్పని అలివేలు పై బండ బూతులు తిడుతూ కులం పేరుతో దూషిస్తూ బెదిరించిన డీఈ మనోహర్‌రెడ్డిపై చర్య తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో దరఖాస్తు ఇచ్చినట్టు తెలిపారు.

సూచిక బోర్డుల ఏర్పాటు తప్పనిసరి

నవతెలంగాణ-నల్లగొండ



పట్టణంలో పనులు జరుగుతున్న చోట తప్పనిసరిగా సుచిక బోర్డులను ఏర్పాటు చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లను మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ.రమణాచారి ఆదేశించారు. శుక్రవారం నల్లగొండ మున్సిపల్ సమావేశం మందిరంలో కాంట్రాక్టర్లు, టౌన్ ప్లానింగ్ బిల్డర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పనులు జరిగేచోట కావలసిన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఎలాంటి ప్రాణనష్టాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అపార్ట్మెంట్‌లు నిర్మించే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని టౌన్ ప్లానింగ్ బిల్డర్లకు సూచించారు. మైనర్ల చేత పనులు చేయించడం చట్ట విరుద్ధమని, నూతనంగా నిర్మించే ప్రతి ఇంటి వద్ద యజమానులు ఇంకుడు గుంతలను విధిగా ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ శాఖ ఇంజనీర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు, కాంట్రాక్టర్లు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విలేకరులకు ఇండ్లస్థలాలు ఇవ్వాలి

నవతెలంగాణ-నల్లగొండ

ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళుతున్న ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులకు ఇండ్లస్థలాలు ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ శుక్రవారం ఒక ప్రకటనలో ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా విలేకరుల బాధలు ఎవరు పట్టించుకోలేదని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచిన విలేకరుల న్యాయమైన డిమాండ్ పరిష్కరించాలని కోరారు. వారి సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు ఎస్ఎఫ్ఐ సంపూర్ణ మద్దతు వుంటుందని పేర్కొన్నారు.

పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి

- మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలి

నవతెలంగాణ-నల్లగొండ



పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని సీఐటీయూ తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తిప్పర్తి ఎంపీడీవో ఆఫీస్ ముందు గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ధర్నాలో గణేష్ పాల్గొని మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని కనీస వేతనం 26000 నిర్ణయించి, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష , కార్యదర్శులు కంచర్ల జానయ్య, పాలడుగు చంద్రయ్య, మైనం మల్లయ్య, పల్లె పీరయ్య, చిట్టిమళ్ళ బిక్షం, నాగరాజు, ఖలీల్, నరేష్, వెంకన్న, పర్శరాములు, వెంకటమ్మ, పద్మ, మరియమ్మ ,చంద్రయ్య, బుజ్జమ్మ, శివ రాజు, హిమమ్ సైదులు, హుస్సేన్, లచ్చయ్య ,,రామచంద్రు, జానమ్మ, తదితరులు పాల్గొన్నారు.




మేడే స్ఫూర్తితో ఐక్య ఉద్యమాలు

నవతెలంగాణ-చండూరు

ఎనిమిది గంటల పని విధానం కార్మికుల హక్కుల కోసం ప్రాణాలర్పించిన మేడే అమరవీరుల స్ఫూర్తితో కార్మిక వర్గం ఉద్యమాలకు సిద్ధంకావాలని సీపీఐ(ఎం) మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయగౌడ్ అన్నారు. మేడే ఉత్సవాలను పురస్కరించుకొని చండూరు మండల పరిధిలోని కొండాపురం గ్రామంలో సీపీఐ(ఎం) జెండాను ఆ పార్టీ సీనియర్ నాయకులు గోలి బిక్షం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ధనుంజయగౌడ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మునుగోడు మండల కార్యదర్శి మిరియాల భరత్, మండల సహాయ కార్యదర్శి వరి కుప్పల ముత్యాలు, చండూరు మండల కమిటీ సభ్యులు కొత్తపల్లి నరసింహ, కొత్తపల్లి బిక్షం తదితరులు పాల్గొన్నారు.

నిరసన ర్యాలీని జయప్రదం చేయండి

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఈనెల 8న హైదరాబాదులో జరిగే నిరుద్యోగ ర్యాలీని జయప్రదం చేయాలని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గౌని రాజా రమేష్ అన్నారు. శుక్రవారం స్థానిక గాంధీభవన్‌లో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు షేక్ అజారుద్దీన్ అధ్యక్షతన నిర్వహించిన యూత్ జోడు బూతు జోడు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈనెల 8న హైదరాబాద్‌కు ప్రియాంక గాంధీ వస్తున్నారని ఆమె సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నిరుద్యోగులు యువకులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ప్రపంచంలో అత్యధికంగా యువకులు కలిగిన దేశంగా ఉన్నదని యువకులు చైతన్యవంతులై బీజేపీ వ్యతిరేక విధానాలను ఉద్యమాలతో తిప్పికొట్టాలన్నారు. వచ్చే ఎన్నికల్లో యువకులు కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు షేక్ ఇమ్రాన్, సిద్దు నాయక్, ప్రధాన కార్యదర్శి మాతంగి సంజీవ్, యువజన కాంగ్రెస్ నాయకులు, పర్వజ్, సురేష్, సతీష్, బబులు, సోను, కిరణ్, చంటి, విజయ్, అజయ్, సిపాయి బాబా, అశోక్,గిరి, క్రాంతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



స్వచ్ఛతకు మారుపేరు పుల్లారెడ్డి స్వీట్స్

నవతెలంగాణ-నల్లగొండ

పుల్లారెడ్డి స్వీట్స్ స్వచ్ఛతకు, నాణ్యతకు మారుపేరని జిల్లా పరిషత్ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని రామగిరి సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన బీ.పుల్లారెడ్డి స్వీట్ హౌస్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రజలకు నాణ్యమైన స్వీట్లు తయారుచేసి అందించాలని యజమాన్యానికి సూచించారు. ఈ సందర్భంగా యజమాని బండ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ పుల్లారెడ్డి స్వీట్స్‌కు రాష్ట్రవ్యాప్తంగా మంచి పేరు ఉందని దృష్టిలో పెట్టుకొని అలాగే ముందుకు సాగుతామని పేర్కొన్నారు. పట్టణ ప్రజలు పలు శుభకార్యాలకు పుల్లారెడ్డి స్వీట్స్‌ను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్ గౌడ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జునరెడ్డి, కౌన్సిలర్లు యామ కవితా దయాకర్, ఖయ్యూం బేగ్, కో ఆప్షన్ మెంబర్ కొండూరు సత్యనారాయణ, మాజీ గ్రంథాలయ చైర్మన్ గాదె వినోద్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్ పునరుద్ధరణ పనుల పరిశీలన

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని కొత్త బస్టాండ్‌లో జరుగుతున్న పునరుద్ధరణ పనులను ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, మున్సిపల్‌చైర్‌పర్సన్ గెల్లిఅర్చనరవితో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల నాణ్యతలో రాజీపడవద్దన్నారు. ప్రయాణికుల భద్రత సౌకర్యాలు, మౌలికవసతుల కల్పనకు కృషి చేయాలన్నారు.నిత్యం బస్టాండ్లోకి అన్ని బస్సులు వచ్చి వెళ్లేలా ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.పనులను వేగ వంతంగా పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ యువజన అధ్యక్షులు రెడ్డి నవీన్‌రెడ్డి, ఎస్సై వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మొక్కలే మానవుని మనుగడకు ఆధారం

నవతెలంగాణ-చివ్వెంల

మొక్కలే మానవుని మనుగడకు ఆధారమని జెడ్పీ సీఈఓ సురేష్ అన్నారు.శుక్రవారం గ్రీన్‌డే సందర్భంగా మండలంలోని భీమ్లాతండా పల్లెప్రకృతి వనంలో వాటరింగ్ చేసే కార్యక్రమానికి హాజరై మాట్లాడారు.మొక్కలు పెం చడం వల్ల పర్యావరణాన్ని కాపాడవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మీ భీమ్లాతండా సర్పంచ్ ధరావత్ హముడ, ఎంపీఓ గోపి, టీఏ విజయ్‌కుమార్, ఫీల్డ్‌అసిస్టెంట్లు రవి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



సువెన్ ఫార్మా కంపెనీని సీజ్ చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

సువెన్ ఫార్మా కంపెనీ సీజ్ చేయాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ డిమాండ్ చేశారు.శుక్రవారం విక్రమ్ భవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. 30 ఏండ్ల కింద రూ.కోటితో సువేన్ కంపెనీ మొదలుపెట్టి రూ.వేల కోట్లు సంపాదించి అనేక చోట్లకు కంపెనీని విస్తరించి నేడు సూర్యాపేటలో కంపెనీ కోసం అతి తక్కువ ధరకు భూములు ఇచ్చిన గిరిజన రైతులను పట్టించు కోకుండా రూ.6,500 కోట్లకు కంపెనీని వేరే వాళ్లకు అమ్ముకొని ప్రజలకు అన్యాయం చేశాడని ఆరోపించారు.ఇక్కడున్న ప్రజలు 30 ఏండ్ల నుండి భూమి కాలుష్యం ,నీటి,వాయుకాలుష్యంతో సతమతమవుతూ అనారోగ్యాల పాలు అవుతున్నారన్నారు.ఈ సమావేశంలో పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక,పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి ఎర్ర అఖిల్, పార్టీ జిల్లా నాయకులు నాగన్న, నర్సన్న, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి రామోజీ,పీఓడబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షురాలు సూరవు రేణుక, శైలజ,పద్మ, పీడీఎస్‌యూ నాయకులు సింహాద్రి, పీవైఎల్ జిల్లా నాయకులు పరుశరాం, సునీల్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.



ఉమా మహేశ్వర జ్యూవెల్లర్స్ ప్రారంభం

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

సూర్యాపేట అలంకార్ టాకీస్‌రోడ్ , ప్రెస్‌బజార్ వద్ద శుక్రవారం ఉమా మహేశ్వర జ్యూవెల్లర్ షోరూంను ప్రముఖ వ్యాపారవేత్త అంతటి కృష్ణ తన స్వంత భవనంలో ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మేఘరాజు సంపత్‌కుమార్, వల్దాసు శ్రీను (రెబల్), అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.



దాచూరి రాంరెడ్డి సేవలు మరువలేనివి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

యుటీఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ దాచూరి.రాంరెడ్డి యుటీఎఫ్ 10 ఆగస్టు1974 న స్థాపించి 25 ఏండ్ల పాటు వ్యవస్థాపక అధ్యక్షులుగా పని చేశారని, ఆయన మృతి తీరనిలోటని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సీహెచ్.రాములు అన్నారు.శుక్రవారం దాచూరి రాంరెడ్డి ఏడవ వర్థంతిని పురస్కరించుకొని స్థానిక టీఎస్ యుటీఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన వర్థంతిసభలో ఆయన మాట్లాడారు.నేటి ఉపాధ్యాయులు రాంరెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుటుంబ సంక్షేమనిధిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎన్.సోమయ్య,జిల్లా కోశాధికారి జీవ వెంకటయ్య, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు జె.యాకయ్య, జిల్లా కార్యదర్శులు ఎస్‌కె.సయ్యద్, బండి పాపిరెడ్డి, వెలుగు.రమేష్, వాయిస్ ఆఫ్ తెలంగాణ టీచర్‌పత్రిక కన్వీనర్ డి.లాలు,సోషల్‌మీడియా కన్వీనర్ డి.శ్రీనివాసాచారి, అకాడమిక్ సెల్ కన్వీనర్ ఆర్.శ్రీను, మండలబాధ్యులు ఏలే.సీనయ్య, బండ్ల రమేష్, ఎన్.సైదా, డి.బాలాజీ, మల్లు ఉపేందర్‌రెడ్డి, బాసిత్‌ఖాన్, చక్రు పాల్గొన్నారు.



ప్రభుత్వాస్పత్రిలో పేషెంట్లకు అన్నదానం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఆర్యవైశ్య సంఘం నాయకులు, మాజీ చైర్మెన్ ఉప్పాల శ్రీనివాస్ గుప్త జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ప్రభుత్వాస్పత్రిలోని 300 మంది పేషెంట్లకు అన్నదానం చేశారు ఈ సందర్భంగా నాల్గో వార్డ్ కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వరరావు మాట్లాడుతూ శ్రీనివాస్ గుప్త పేదల పెండ్లి లకు పుస్తెల దానం చేయడం, వారికి ఆర్థికంగా సహాయం చేయడం ,పేదకుటుంబాలను ఆదుకుంటున్నారన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎం.సాయిబాబా, వీర్లపాటిభాస్కర్, పెండ్యాల నాగరాజు,నిర్మల, మల్లికార్జున్‌స్వామి,కందిబండ శేఖర్ ,సాయి, పవన్, చెన్నంసురేష్, శ్రీనివాస్, కోటి తదితరులు పాల్గొన్నారు.



లింగ వివక్షను ఎదురించాలి

నవతెలంగాణ-నూతనకల్

బాలికలు తమ పట్ల ఎదురవుతున్న వివక్షను ఎదురించాలని ఎంవీ ఫౌండేషన్ మండల బాధ్యులు చిప్పలపల్లి రవి అన్నారు.శుక్రవారం నూతనకల్ మండలపరిధిలోని సోమ్లా తండా ఆవాసప్రాంతమైన తేజతండాలో ఐసీడీఎస్,ఎంవీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కిషోర బాలికల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబంలో బాలికలకు ఇంటి వంట పనులు చేయించటం,బాలురను ఇంటి పనుల్లో సహాయం చేయనివ్వకుండా వివక్షను చూపడం సరికాదన్నారు.మహిళలకు వేతనం లేని పనులను ,అధిక వేతనం ఉన్న పనుల్లో పురుషులు ఉన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఆంగోత్ సుజాత, గుగులోతు కమల కిషోర్, బాలికల ప్రతినిధులు గుగులోతు రజిత, గుగులోతు సుష్మా, రాజేశ్వరి ,స్వప్ననిహారిక, వినోద,సరిత, కీర్తన, పావని, రమావత్ ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

- బస్తీదవాఖాన మోడల్ మెగాపార్క్ ప్రారంభం
- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్



అభివృద్ధిలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు.శుక్రవారం పట్టణంలోని 10వ,11వ వార్డుల్లో ప్రజల రాకపోకల సౌకర్యార్థం కాలువలపై రూ.20లక్షల వ్యయంతో నిర్మించిన నూతన కల్వర్ట్ బిడ్జిని, రూ.13 లక్షల వ్యయంతో బస్తీ దవాఖానను, 8వ వార్డులో రూ.1.50 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన కోదాడ అర్బన్ మెగా పార్కును ఎమ్మెల్యే ప్రారంభించారు.బీఆర్ఎస్ నాయకులు మామిడి రామారావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీలకతీతమైన అభివృద్ధినే ఎజెండాగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో సాగుతున్న అభివృద్ధి పనులలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు.2018 కు ముందు ప్రస్తుతం ఉన్న పరిస్థితులపై ప్రజలు ఆలోచించాలని కోరారు. ప్రజలందరికి ఉపయోగపడే విధంగా అర్బన్ మోడల్ పార్కును ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామని ఆయన అన్నారు.పట్టణాలకు నూతన హంగులు వస్తున్నాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి- సంక్షేమ పథకాలను రెండు కండ్లలాగా చూస్తూ ముందుకెళ్తుందన్నారు.అనంతరం ఆయా వార్డులలోని కల్యాణలక్ష్మీ,షాదీముబారక్ లబ్దిదారులను శాలువాతో సత్కరించి చెక్కులు అందజేశారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ హేమంత్ కేశవ్‌పాటిల్, ఆర్డీఓ కిషోర్‌కుమార్, తహసీల్దార్ శ్రీనివాస్‌శర్మ, కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు చందు నాగేశ్వరరావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సత్యబాబు, ఆల్తాఫ్ హుస్సేన్, అనంత సైదయ్య,కౌన్సిలర్లు మామిడి పద్మావతి, రమణనాయక్, కందుల చంద్రశేఖర్, కోట మధు, షేక్ మదార్, సాదిక్, ఖజా, స్వామినాయక్, డాక్టర్ బ్రహ్మం, బెజవాడ శ్రవణ్, కట్టెపోయిన శ్రీనివాస్‌యాదవ్, గుండెలసూర్యనారాయణ, బీఆర్ఎస్ నాయకులు సంపేట ఉపేందర్,తుమ్మలపల్లి భాస్కర్, పసుపులేటి రామారావు, గంధంపాండు, నెమ్మాది దేవమణి, తాజ్, రహీం, బత్తులఉపేందర్, వంశీ, లక్ష్మీనారాయణ, అఖిల్, ప్రభుత్వ అధికారులు, డాక్టర్లు నిరంజన్, కల్యాణ్‌చక్రవర్తి పాల్గొన్నారు.

వైభవోపేతంగా మట్టపల్లి శ్రీ లక్ష్మీనర్సింహస్వామి కల్యాణం

- పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మఠంపల్లి



మట్టపల్లి శ్రీలక్ష్మీనర్సింహస్వామి కల్యాణం గురువారం అర్ధరాత్రి నుండి శుక్రవారం తెల్లవారుజాము వరకు వైభవోపేతంగా శాస్త్రోయుక్తంగా నిర్వహించారు.స్వామివారి కల్యాణానికి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి దంపతులు పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు.ఈసందర్భంగా ఆలయంవద్ద సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.తెలుగు రాష్ట్రాలలో శ్రీశైలం తర్వాత అన్నివర్గాల అన్నదాన సత్రాలు మట్టపల్లిలో ఉన్నాయి. నాగార్జున సిమెంట్స్,సాగర్ సిమెంట్స్ భవ్యా సిమెంట్స్, వారు మజ్జిగ, మంచినీళ్ల ప్యాకెట్లు భక్తులకు



అందించారు.నాగార్జున సిమెంట్స్ వారు ప్రత్యేకంగా వైద్య క్యాంపు ఏర్పాటు చేశారు.ఈకార్యక్రమంలో ఎంపీపీ మూడవత్ పార్వతి,సర్పంచ్ దాసరి విజయలక్ష్మీవెంకటరమణ, అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయకుమార్, చెన్నూరి మట్టపల్లిరావు,కార్యనిర్వాహణ అధికారి సిరికొండ నవీన్,ధర్మకర్తల కమిటీ సభ్యులు కుమ్మరికుంట్ల వెంకట నారాయణ,గుండా కొండలరెడ్డి, వేదపండితులు,అర్చకులు బోర్రావాసు దేవచార్యులు,తూమాటి రామాచార్యులు, తూమాటి శ్రీనివాసాచార్యులు, బ్రహ్మాచార్యులు, పద్మనాభాచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, బద్రీనాథ్ చార్యులు,పనిభూషణ మంగాచార్యులు,కొండవీటి శ్రీనాథశర్మ, మహాదేవశర్మ తదితరులు పాల్గొన్నారు.

రామిశెట్టి బ్రహ్మం ప్రయాణికులవిశ్రాంతిప్రాంగణం ప్రారంభం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలో రామిశెట్టి బ్రహ్మం 21వ వర్ధంతి సందర్భంగా నిర్మించిన ప్రయాణికుల విశ్రాంతి ప్రాంగణాన్ని శుక్రవారం సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్న చంద్రశేఖర్, ఆ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు.ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మం భౌతికంగా మన మధ్య లేకపోయినప్పటికీ ఆయన చేసిన పోరాటాలు, ఉద్యమాలు మనకు ఆదర్శంగా నిలిచాయన్నారు.బ్రహ్మం ఆశయ సాధన కోసం మనం కృషి చేయాన్నారు. సింగిల్ విండో చైర్మెన్‌గా, నిబద్ధతగల నాయకునిగా పని చేశారన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎల్లావుల రాములు, కేవీఎన్,ఎస్వీ ప్రసాద్, జిల్లా నాయకులు కంబాల శ్రీనివాస్ ,పాలకూరి బాబు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు,కేవీఎం మూర్తి, మామిడి వెంకటేశ్వర్లు, జడ శ్రీనివాస్, ఎల్లావుల రమేశ్, గుండా రమేష్,దంతగాని సత్యనారాయణ,ఆర్.శ్రీనివాస్, స్వామి, కృష్ణ, సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి నాగవరపు పాండు తదితరులు పాల్గొన్నారు.



ఆదిరెడ్డి కృష్ణారెడ్డి జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకం



నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు, పెన్‌పహాడ్ మండలం అనాజీపురం గ్రామ మాజీ సర్పంచ్ ఆదిరెడ్డి కృష్ణారెడ్డి జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్ అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లాకేంద్రంలోని మల్లు వెంకటనర్సింహారెడ్డి భవన్‌లో కృష్ణారెడ్డి 32వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాజీపురం గ్రామంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాటం చేస్తున్న ఆదిరెడ్డి కృష్ణారెడ్డిని ఆనాటి కసాయి కాంగ్రెస్ గూండాలు అతి కిరాతకంగా హత్య చేశారన్నారు. అనాజీపురం గ్రామంలో పేదలకు ఇండ్లు, స్థలాలు, పక్కా ఇండ్ల నిర్మాణం చేపట్టాలన్నారు.పేదలకు సాగు భూములు పంచాలని, చెరువులో ప్రజలందరికీ వాటా కల్పించాలని కోరారు.అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వీరబోయిన రవి, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం .రాంబాబు, చివ్వెంల మండల కార్యదర్శి బచ్చలకూర రామ్‌చరణ్, సీఐటీయూ పట్టణ కన్వీనర్ మామిడి సుందరయ్య పాల్గొన్నారు.

నిరుద్యోగ జంగ్‌సైరన్‌ను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ప్రియాంకగాంధీ వస్తున్న తరుణంలో సూర్యాపేట నియోజకవర్గంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించి సూర్యాపేట నియోజకవర్గం నుంచి భారీగా జనసమీకరణం చేసి,ప్రతి మండలంలో మండల అధ్యక్షులు సమావేశాలు ఏర్పాటు చేసి భారీ జనసమీకరణతో సభను విజయవంతం చేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి భానుప్రకాష్‌రెడ్డి కోరారు.శుక్రవారం కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సూర్యాపేట నియోజకవర్గ సమీక్షా సమావేశం జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ నెల 8 న జరిగే నిరుద్యోగ జంగ్ సైరన్ సభకు వేలాది మంది తరలి రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు అంజద్ అలీ, యువజన కాంగ్రెస్ జిల్లాఅధ్యక్షుడు బైరు శైలేందేర్‌గౌడ్,మండల అధ్యక్షులు కోతి గోపాల్‌రెడ్డి,తూముల సురేష్‌రావు,ధరావత్ వీరన్న నాయక్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలగాని బాలుగౌడ్, జిల్లా కార్యదర్శి నాగుల వాసు, చెరుకురాము,సేవాదల్ చీఫ్ ఆలేటి మాణిక్యం, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తంగేళ్ళ కర్నాకర్‌రెడ్డి, ఐఎన్‌టీయూసీ పట్టణ అధ్యక్షుడు వల్దాసు శ్రీను,జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ యలగందుల సాయినేత పాల్గొన్నారు.



సూర్యాపేటలో...

తుంగతుర్తి : కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఈ నెల 8న హైదరాబాద్‌లో విద్యార్థి నిరుద్యోగ గర్జనకు కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంకగాంధీ వస్తున్నారని, కార్యకర్తలు నిరుద్యోగులు యువత పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్, ఎల్డీఎంఆర్‌సీ నియోజకవర్గ ఇన్‌చార్జి బాలలక్ష్మీ, నియోజకవర్గ ఇన్‌చార్జి గుడిపాటి నర్సయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం మండలపరిధిలోని కరివిరాల గ్రామంలో ఆ పార్టీ జిల్లా మహిళా కమిటీ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్‌రావు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు.9 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో నిరుద్యోగ బతుకులు ఆగమ్య గోచరంగా మారాయన్నారు. తూతూమంత్రంగా నోటిఫికేషన్లు విడుదల చేసి ఆన్లైన్ అప్లికేషన్ల ద్వారా ఫీజులను దండుకుంటున్నారని ఆరోపించారు.ఖాళీలను భర్తీ చేసేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి నిరుద్యోగుల పక్షాన యువత తరపున కాంగ్రెస్ పోరాడుతుందని తెలిపారు.తుంగతుర్తి నియోజకవర్గంలో పోలీసు యంత్రాంగం మొత్తం అధికార పార్టీ ఎమ్మెల్యే కొమ్ముగాస్తున్నారని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే కనుసన్నల్లోనే తిరుమలగిరి మండలంలోని దళిత బంధు పథకంలో అక్రమాలు జరిగాయన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలఅధ్యక్షులు దొంగరి గోవర్ధన్ , జిల్లా నాయకులు తిరుమల ప్రగడ కిషన్‌రావు, మద్దిరాల మండల అధ్యక్షుడు ముక్కల అవిలమల్లు, తిరుమలగిరి మండల అధ్యక్షుడు ఎల్సోజ్ నరేష్, అర్వపల్లి మండల అధ్యక్షుడు మొరపాకసత్యం, అర్వపల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగి శ్రీను, నూతనకల్ మండల అధ్యక్షులు నాగం సుధాకర్‌రెడ్డి, తుంగతుర్తి నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షుడు అఫీజ్‌ఖాన్, అన్నారం సర్పంచ్ మిట్టగడుపుల అనుఖ్, మద్దిరాల మండల సీనియర్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, తుంగతుర్తి మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ రామడుగు నవీన్‌చారి, యువజన కాంగ్రెస్ నాయకులు పసుల అశోక్ యాదవ్, రావులపల్లి మాజీ ఎంపీటీసీ చింతకుంట్ల బాబు, సుధాకర్‌యాదవ్ పాల్గొన్నారు.



ఐకేపీకేంద్రాల్లో రైతులకు తప్పని తిప్పలు

నవతెలంగాణ-పాలకవీడు

ఐకేపీ కేంద్రాల్లో రైతన్నను కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి.ఆరుగాలం కష్టపడి పండించిన పంటను ప్రభుత్వం కొంటున్నామని చెప్తున్నా, ఆచరణలో మిల్లర్ల దోపిడికి బలి కాక తప్పడం లేదు.మండలంలోని శూన్యపహాడ్, జాన్‌పాడు గ్రామాల్లో ప్రభుత్వం ఐకేపీసెంటర్లను గత నెల 22న ప్రారంభించింది. దొడ్డురకం ధాన్యాన్ని పండించిన రైతాంగానికి మద్దతు ధర ఆచరణలో రావడంలేదని రైతులు వాపోతున్నారు.20 రోజులుగా కొంతమేర ధాన్యాన్ని అమ్మగలిగామని, లారీలు సమయానికి రాకపోవడంతో పడిగాపులు కాయాల్సి వస్తుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు అకాల వర్షాలు కురుస్తుండడంతో ధాన్యం రాశులు తడుస్తున్నాయని. అధికారులు తేమ, తాలు పేరుతో 40 కేజీల బస్తాకు అదనంగా మరో కేజీకి పైగా తూకం వేసుకుంటున్నారని వాపోతున్నారు.అయినా భరించి ఒడ్లు లారీలకు ఎత్తిన తర్వాత మిల్లర్లు, మడతపేచీలు పెట క్వింటాకు మరో మూడు నుండి నాలుగు కేజీలు కోతలు విధించి, దిగుమతి చేసుకుంటున్నారని కన్నీరు మున్నీరవుతున్నారు. మొత్తంగా ప్రభుత్వం అందించే మద్దతు రేటులో క్వింటాల్‌కు ఆరు నుంచి ఏడు కేజీలు (సుమారు 150 రూపాయలు) నష్టపోతున్నామని మహిళ రైతు ఆవేదన వ్యక్తం చేసింది.శూన్యపహాడ్ ఐకేపీ కేంద్రంలో ఇంకా 8వేల బస్తాలు కాంటాలు కావాల్సి ఉంది. లారీలను సకాలంలో పంపించి కోతలు విధించకుండా తమ ధాన్యాన్ని కొనాలని, గిరిజన రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

లారీల కొరత ఉంది

ఐకేపీ నిర్వాహులు-సాయి

లారీల కొరత బాగా ఉంది. మిల్లుల యజమానులు కొందరు తాము ధాన్యాన్ని ఐకేపీసెంటర్‌లో నిర్ధారణ చేసి పంపించినా, తరుగు తీస్తున్నారు.ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం.

కొనుగోలుకేంద్రంలో కౌలు రైతు ధాన్యం చోరీ

నవతెలంగాణ-అర్వపల్లి



మండలంలోని తిమ్మాపురం పీఏసీఎస్ కేంద్రంలో గురు వారం రాత్రి100 బస్తాల ధాన్యం చోరీ అయింది. గ్రామానికి చెందిన కొనతం చక్రారెడ్డి అనే రైతు భూమిని బురకపేట్ట తండాకు చెందిన బానోతు హుస్సేన్ అనే రైతు కౌలుకు తీసుకొని సాగుచేస్తున్నాడు.పదెకరాల భూమిలో 300 బస్తాల ధాన్యం పండగా ఆధాన్యాన్ని గ్రామంలోని పీఏసీఎస్ కేంద్రంలో విక్రయిం చడానికి తెచ్చాడు. అందులో సుమారు100 బస్తాల ధాన్యాన్ని గురువారం రాత్రి దొంగలు చోరీ చేశారు.ధాన్యం విలువ రూ.80 వేలు ఉంటుందని హుస్సేన్ వాపోయాడు.

సతీష్ బట్ రాజుకు బీర్ల ఐలయ్య పరామర్శ

నవతెలంగాణ -యాదగిరిగుట్ట



యాదగిరిగుట్ట పట్టణంలోని బీసీ కాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు కల్వకొలను సతీష్ బట్ రాజ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నాడు. శుక్రవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య పరామర్శించి ఆరోగ్యం ఎలా ఉందో తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంపీపీ చీర శ్రీశైలం, మండల అధ్యక్షుడు కానుగు బాలరాజ్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు బందారపు బిక్షపతి, కౌన్సిలర్ మల్లేష్ తదితరులు ఉన్నారు.

బియ్యం పంపిణీ

నవతెలంగాణ- ఆలేరు రూరల్



మండలంలోని గొలనుకొండ గ్రామంలో ఇటీవల కాసా సిద్ధమ్మ అకస్మాత్తుగా మరణించడంతో వారి కుటుంబ సభ్యులను శుక్రవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య పరామర్శించి 50 కిలోల బియ్యం పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు మాటూరి కృష్ణమూర్తి, ఎంపీటీసీ లక్ష్మి రా మల్లయ్య ,ఉప సర్పంచ్ మధుసూదన్, కిసాన్ సెల్లు మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి ,బీసీ సెల్ మండల చైర్మన్ మధు, పార్టీ నాయకులు వెంకటేష్ ,రవి ,నాగేందర్, కుమార్ ,శ్రీను ,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

రెజ్లర్లపై ఢిల్లీ పోలీసుల అమానుష ప్రవర్తన

- బేటీబచావో అంటే ఇదేనా?
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్



నవతెలంగాణ - భువనగిరి

అంతర్జాతీయ వేదికలపై దేశానికి పేరు ప్రతిష్టలు తెచ్చిపెట్టిన రెజ్లర్లపై రాత్రిపూట ఢిల్లీ పోలీసులు ప్రవర్తించిన తీరు అమానుషమని, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని, జాతీయ క్రీడాకారిణుల పట్ల వ్యవహరించిన తీరు సిగ్గుచేటని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో సుందరయ్య భవన్లో జరిగిన జిల్లా కార్యదర్శి వర్గ సమావేశంలో వారు మాట్లాడుతూ ఢిల్లీలో నాలుగు రోజులుగా భారీ వర్షాల్లో పడడంతో జంతర్‌మంతర్లో నడిరోడ్డుపై ఆందోళన కొనసాగిస్తున్న రెజ్లర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఢిల్లీ పోలీసుల చర్యను సీపీఐ(ఎం) తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు. దేశ ఆడబిడ్డలపై ఆకృత్యాలకు పాల్పడడంలో బీజేపీ ఏమాత్రం వెనుకాడడం లేదన్నారు. యువతుల పట్ల ఢిల్లీ పోలీసులు అన్యాయంగా ప్రవర్తించిన తీరు బాధాకరం కలవరం కలిగిస్తుందన్నారు. ఆడబిడ్డల గౌరవ ,మర్యాదలను ఈ విధంగా మంట కలపడం సిగ్గుచేటన్నారు. నిరసనకారులను వేధించేబదులు నేరుగా హోం మంత్రి అమిత్ షా ఆధ్వర్యంలోని ఢిల్లీ పోలీసులు బీజేపీ, బీడబ్ల్యూఎఫ్ఐ అధ్యక్షులు హర్యానాలోని ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న బ్రిషన్ భూషణ్ శరణ్ సింగ్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. బేటీ బచావో అంటే ఇదేనా అని ప్రశ్నించారు. దేశంలోని రెజ్లర్లు, రైతులు ,జర్నలిస్టులు, యువతను అరెస్టు చేయడం దేశంలో కొత్త విప్లవానికి నాంది పలుకుతుందన్నారు. అరెస్టు చేసిన వారిని ఢిల్లీ పోలీసులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రెజ్లర్లపై క్రూరమైన దాడి వారి నిరసనను విధ్వంసం చేసే కుట్రకు పరాకాష్ట అని అన్నారు. .ఢిల్లీ పోలీసుల అనుచిత ప్రవర్తనతో ఆగ్రహం వ్యక్తం చేసిన రెజ్లర్లు తమ పతకాలు, అవార్డులను తిరిగి ప్రభుత్వానికి ఇచ్చేందుకు ముందుకు వచ్చారన్నారు. బాధ్యులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆలస్యం చేయకుండా బ్రిష్ భూషణ్ శరన్ సింగ్‌ను కటకటాల వెనక్కి నెట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ ,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటర్ బాలరాజు గౌడ్, కల్లూరు మల్లేశం, దాసరి పాండు, తదితరులు పాల్గొన్నారు.

అంజన్ కుమార్ యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీర్ల



నవతెలంగాణ- యాదగిరిగుట్ట రూరల్

మాజీ ఎంపీ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు అంజన్ కుమార్ యాదవ్ జన్మదినం సందర్భంగా శుక్రవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య శుభాకాంక్షలు తెలిపి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ప్రసాదం, చిత్రపటం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం, మండల అధ్యక్షుడు కానుగు బాలరాజు గౌడ్, పట్టణ అధ్యక్షులు బందారపు బిక్షపతి, కౌన్సిలర్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

హస్తకళకు నిధుల వినియోగంపై అవగాహన

నవ తెలంగాణ -భువనగిరి రూరల్



కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం మహిళ ఇక్కత్ చైతన్య హస్తకళకు జిల్లా గ్రామీణ అభివృద్ధి ఆధ్వర్యంలో రుర్బాన్ క్లస్టర్ నిధుల వినియోగంపై సమగ్ర అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ పమేలా సత్పతి హాజరై మాట్లాడారు. మహిళ ఇక్కత్ చైతన్య హస్తకళా మాక్స్ కొమ్మలగూడం , బీనా రావు క్రియేటివ్ బిఎంఎసిఎస్ సభ్యుల కమిటి మెంబర్, హ్యాండ్లూమ్స్ ఏడి జిల్లా గ్రామీణాభివృద్ధి ఆధ్వర్యంలో రూర్బన్ క్లస్టర్ మంజూరు చేసిన నిధుల వినియోగం పై సమగ్ర అవగాహన , దిశానిర్దేశం, ప్రణాళిక , నైపుణ్యం, వస్త్ర ఉత్పత్తి, ఇతర మెలుకువలపై వివరించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అదనపు అధికారి నాగి రెడ్డి ప్రత్యేక చొరవ చూపించి దిశ నిర్దేశంచేశారు.ఈ కార్యక్రమంలో హ్యాండ్లూమ్స్ , టెక్స్‌టైల్స్ అధికారి విద్య సాగర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగి రెడ్డి ,మాక్స్ సభ్యులు పాల్గొన్నారు.

వికలాంగులకు ఉపాధి హామీలో పని కల్పించాలి

- ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర కార్యదర్శి ఎం.అడివయ్య

నవతెలంగాణ- భువనగిరిరూరల్



ఉపాధి హామీలో వికలాంగులకు జాబ్ కార్డ్ ఇచ్చి పని కల్పించాలని, ఆసరా పెన్షన్ల మంజూరుకు ఆదాయ పరిమితి నిబంధన విధించే జీవో 17ను వెంటనే రద్దు చేయాలని, వికలాంగుల పెన్షన్ 10 వేలకు పెంచాలని ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర కార్యదర్శి ఎం.అడివయ్య డిమాండ్ చేశారు. ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశం శుక్రవారం స్థానిక దుంపల మల్లారెడ్డి భవన్లో జిల్లా అధ్యక్షులు సురపంగా ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో 43.02 లక్షల మంది వికలాంగులు ఒక్కటి కంటే ఎక్కువ వైకల్యాలు కలిగిన వారు ఉన్నారన్నారు. రాష్ట్ర జనాభాలో 12.02శాతం వికలాంగులు ఉన్నారని, జనాభా పెరుగుదలకు అనుగుణంగా సంక్షేమ పథకాల్లో 12 శాతం వికలాంగులకు కేటాయించాలని, నామినేటెడ్ పదవులలో వికలాంగులకు రిజర్వేషన్స్ కలిపించెందుకు ప్రత్యేక చట్టం చేయాలనీ డిమాండ్ చేశారు. వికలాంగుల కుటుంబాలకు 250 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వాలనీ అన్నారు .వైకల్య ధృవీకరణ పత్రం కలిగిన వికలాంగులకు బస్సులు, రైల్వేలలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న బ్యాక్ లాక్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్‌చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో వికలాంగులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఇంటి స్థలం ఉన్నవారికి రూ.5లక్షలు నిర్మాణం కోసం ఇవ్వాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వనం ఉపేందర్,జిల్లా కోశాధికారి బి స్వామి, జిల్లా నాయకులు లలిత, అంజన్ శ్రీ, కొమురయ్య, ఇంజ పద్మ, రజిత, రుభేన్, మురళి, పద్మ, మనోహర, అంజయ్య, రాఘవులు, ఎల్లయ్య, శ్రీనివాస్ రెడ్డి, మహబూబ్ రెడ్డి పాల్గొన్నారు.


రాజాపేట

ఘనంగా మేడే ఉత్సవాలు

నవతెలంగాణ - రాజాపేట

మేడే వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం మండలకేంద్రంలో సీపీఐ(ఎం) జెండానుఆ పార్టీజిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నర్సింహులు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేడు పాలకులు పేద ప్రజలకు సంక్షేమ పథకాల అందించి ఆదుకోవాల్సిన అవసరముందన్నారు .పేదలందరికీ ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఇంటి నిర్మాణానికి మూడు లక్షల రూపాయలు ఇవ్వాలన్నారు. మండలంలోని ఇల్లు లేని పేదలందరికీ ఇంటి స్థలాలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మండల కార్యదర్శి బబ్బురి శ్రీనివాస్, నాయకులు కటికల రామచంద్రము, పబ్బోజు రాధమ్మ ,రాజు, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : ఆలేరు పట్టణంలో పాల కేంద్రం వద్ద ఐఎఫ్‌టియు , పెయింటర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే వారోత్సవాల్లో భాగంగా జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మామిడాల బిక్షపతి, కల్లెపు అడవయ్య ,యిక్కిరి సహదేవ్, మాలోత్ మోతిలాల్, మామిడాల బాల మల్లేష్ ,మారుజోడు సిద్దేశ్వర్, యిక్కిరి బీరయ్య ,యిక్కీరి సిద్దులు, పాల్గొన్నారు.

ఆలేరురూరల్: చికాగో అమరవీరుల నెత్తుటి సాక్షిగా పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని పెట్టుబడిదారి వ్యవస్థ రూపంలో కార్మికుల శ్రమ దోపిడి జరుగుతుందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దూపటి వెంకటేశ్ అన్నారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని గొలనుకొండ గ్రామంలో మేడే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులను కాలరాస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు బుగ్గ నవీన్ , నల్ల మాస తులసయ్య ,శాఖా కార్యదర్శి సంఘీ రాజు, పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్ల పల్లి ముత్యాలు, మధ్యబోయిన ఉప్పలయ్య , బొడ హనుమంతు , మధ్యబోయిన శివ , నరసయ్య సుధాకర్ , శ్రీను, యాదగిరి , అయోధ్య, శేఖర్, ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.


ఆలేరురూరల్

కొలనుపాకలో కంటి వెలుగు ప్రారంభం

నవతెలంగాణ- ఆలేరు రూరల్ .

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో రైతు వేదికలో శుక్రవారం మండల ఎంపీపీ గంధమల్ల అశోక్ ,సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నవీన్ నోడల్ ఆఫీసర్ పెద్ద లక్ష్మి ,ఉప సర్పంచ్ మామిడాల అనిత అంజయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు జంగస్వామి ,వార్డు సభ్యులు తోడేటి నరేందర్ ,జంగా పరశురాములు, గుర్రాల బాలరాజు ,పుప్పాల మహేష్ ,జంగా కమల, ఏఎన్ఎంలు సునీత, రత్న బాయ్ పిఎసిఎస్ డైరెక్టర్ మల్లేష్ .ఆశ వర్కర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుని కుటుంబాన్ని పరామర్శించిన గుడిపాటి

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూరు మండలం దత్తప్పగూడెం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బోనగిరి యాదయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా శుక్రవారం ఆయన భౌతిక కాయాన్ని కాంగ్రెస్ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడిపాటి నర్సయ్య సందర్శించి



పూలమాల వేసి నివాళులర్పించారు. యాదయ్య కుమారులు యూత్ కాంగ్రెస్ నాయకులు బోనగిరి సంతోష్, సతీష్ లను పరామర్శించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ దత్తప్పగూడెం గ్రామశాఖ అధ్యక్షుడు రాయప్ప, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మలిపెద్ది మల్లారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు మందుల సురేష్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రామారావు సేవలు చిరస్మరణీయం

నవతెలంగాణ -ఆలేరుటౌన్

అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య కు అరుణోదయ ప్రజా కళలను,సంస్కృతిని కాపాడటంలో రామారావు సేవలు చిరస్మరణీయమని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి బేజాడి కుమార్,జిల్లా అధ్యక్షులు సుంచు యాకోబు,జిల్లా ప్రధాన కార్యదర్శి శిరబోయిన రాజయ్య అన్నారు. ఆలేరు పట్టణంలో శుక్రవారం ఆ పార్టీ కార్యాలయం ఆవరణలో రామారావు 4 వర్ధంతి పురస్కరించుకొని రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బర్మ బాబు, ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి ఉరడి రామ చంద్రు, జిల్లా కమిటి సభ్యులు తమ్మడి అంజయ్య, పీఓడబ్ల్యూ జిల్లా కమిటీ సభ్యులు బి.వినోద, లక్ష్మీ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల స్ఫూర్తిని మోడీ ప్రభుత్వం కాలరాస్తుంది

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

నవతెలంగాణ- రామన్నపేట



అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న కార్మిక హక్కులను, అమరవీరుల స్ఫూర్తిని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కాలరాస్తుందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ఆరోపించారు. శుక్రవారం మండలంలో రామన్నపేట, ఇస్కిళ్ళ, కక్కిరేణి, ఎన్నారం గ్రామాలలో బహిరంగ సభ జయప్రదం చేయాలని కార్మికులకు కలిసి కార్మిక గర్జన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఆయన మాట్లాడుతూ మేడే వారోత్సవాల ముగింపు సందర్భంగా ఈ నెల 7న భువనగిరిలో నిర్వహించే కార్మిక గర్జన బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలుగా మార్చుతూ నాలుగు లేబర్ కోడ్ లను మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిందని విమర్శించారు. ఈ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య, ప్రజాసంఘాల రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరవుతున్నారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల కన్వీనర్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గొరిగెసోములు, గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షులు బందెల బిక్షం,హమాలీ సంఘం నాయకులు అంజయ్య, నరసింహ, ప్రజా సంఘాల నాయకులు వేముల సైదులు, నాయకులు నగేష్, గోరయ్య, గిరి పాల్గొన్నారు.

అవగాహన లేని ఆరోపణలు చేస్తున్న కుంభం

- మున్సిపల్ చైర్మెన్ ఆంజనేయులు

నవతెలంగాణ - భువనగిరి

డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి భువనగిరి పట్టణం అభివృద్ధి పనులపై అవగాహన లేకపోవడంతో లేనిపోని ఆరోపణలు చేస్తున్నాడని మున్సిపల్ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు విమర్శించారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి జిల్లా కేంద్రమైన భువనగిరి మున్సిపాలిటీ కెసిఆర్ కేటీఆర్ చొరవతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారన్నారు. పట్టణంలో రోడ్డు వెడల్పు, విద్యుత్ దీపాలు, భువనగిరి పెద్ద చెరువు సుందరీకరణ, అర్బన్ కాలనీకి రైల్వే గేటు పక్కనుండి రోడ్డు వేయడానికి నిధులు తేవడం, డబల్ బెడ్ రూమ్, క్రీడాకారుల కోసం జూనియర్ కళాశాల గ్రౌండ్, మల్టీ పర్పస్ మోడల్ మార్కెట్, పార్కుల అభివృద్ధి లాంటి ఎన్నో పనులు చేశారని అన్నారు. పట్టణంలోని అన్ని వార్డుల్లోనూ పర్యటించి ప్రజల యొక్క సమస్యలను అవసరాలను గుర్తించి వాటిని పరిష్కరించడానికి నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే పైన శేఖర్ రెడ్డి అన్నారు. ఈ సమావేశంలో గ్రంథాలయాల సంస్థ చైర్మెన్ డాక్టర్ జడల అమరేందర్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మెన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ చింతల కిష్టయ్య పట్టణ అధ్యక్షులు ఎవి.కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రం దేశానికి ఆదర్శం

నవతెలంగాణ- ఆలేరుటౌన్



ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమల్లో దేశానికి ఆదర్శంగా నిలిచిందనిబీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేశం అన్నారు. శుక్రవారం పట్టణకేంద్రంలోని 2, 3, 4, 5, 10, 12 వార్డులలో పీఏసీఎస్ వైస్ చైర్‌పర్సన్ చింతకింది చంద్రకళ,మురహరి తో కలిసి కల్యాణ లక్ష్మి చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం అనేక అభివృద్ధి ,సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. బీఆర్ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో 19 మందికి చెక్కులను పంపిణీ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షుడు మొరిగాడి వెంకటేష్, ఆలేరు మాజీ సర్పంచ్ చింతకింది మురళి,కౌన్సిలర్లు బేతి రాములు, కందుల శ్రీకాంత్, కోఆప్షన్ సీస రాజేష్ ,ఉపాధ్యక్షులు బీజని బాలరాజ్,మహిళా విభాగం అధ్యక్షురాలు సీస మహేశ్వరి, బింగి రవి, పట్టణ కార్యదర్శి పత్తి వెంకటేష్, అధికార ప్రతినిధి ముదిగొండ శ్రీకాంత్, దయ్యాల సంపత్, బింగి గణేష్, ఆలేట్ అనిల్, సీసా ప్రవీణ్ ,2 వ వార్డు అధ్యక్షులు కొండ చంద్రారెడ్డి, సీస సత్తయ్య, మెరుగు కృష్ణమూర్తి ,ఎర్ర దేవదానం, సంగి స్వామి, చిట్టి మిల్ల వెంకటేష్ ,దుడుక గణేష్, గట్టు శ్రీను టింకు బన్నీ ఆలేటి అరుణ పాల్గొన్నారు.

12న రొడ్డ అంజయ్య ప్రథమ వర్ధంతి సభను జయప్రదం చేయండి

- వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-చౌటుప్పల్



ఈనెల 12న చౌటుప్పల పట్టణంలో నిర్వహిస్తున్న రొడ్డ అంజయ్య ప్రథమ వర్ధంతి సభలో వ్యవసాయ కూలీలు, జాతీయ గ్రామీణ ఉపాధి కార్మికులు, అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. శుక్రవారం చౌటుప్పల పట్టణంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఆసంఘం మండల కమిటీ సమావేశం జిల్లా కమిటీ సభ్యులు బోయ యాదయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రొడ్డ అంజయ్య కష్టజీవుల, కార్మికుల, వ్యవసాయ కూలీల సమస్యల పరిష్కారం కోసం, వారి హక్కుల అమలు కోసం జీవితాంతం పనిచేసి అమరుడైనారన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో , యాదాద్రి భువనగిరి జిల్లాలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడిగా, జిల్లా అధ్యక్షునిగా అనేక బాధ్యతలు నిర్వహిస్తూ నిరంతరం భూమిలేని పేదలకు భూమి కావాలని, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, వ్యవసాయ కూలీలకు కూలి రేట్లు పెంచాలని అనేక పోరాటాలు నాయకత్వం వహించి కూలి రేట్ల పెంపులో,పేదలకు భూ పంపిణీలో కీలక పాత్ర పోషించిన ప్రజా నాయకుడు అంజయ్య అని కొనియాడారు. 12న పాధిహామీ చట్టం - సవాళ్లు పై జిల్లా సదస్సు నిర్వహిస్తున్నామని ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు, రాష్ట్ర కార్యదర్శి నారిఐలయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు ములకలపల్లి రాములు, జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి హాజరుకానున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి గుంటోజి శ్రీనివాస్ చారి, మండల కార్యదర్శి బొజ్జ బాలయ్య, మండల నాయకులు మానే సాలయ్య, రాపోతు పద్మ, యాట బాలరాజు, కొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

7న బహిరంగ సభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-గరిడేపల్లి

ఈనెల 7న జరిగే బీఎస్పీ బహిరంగసభను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా ఇన్‌చార్జి నవీన్‌కుమార్ కోరారు.శుక్రవారం మండలకేంద్రంలోని ఆ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం మండలకన్వీనర్ అమరవరపు వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పెద్దపంగుపేందర్, అసెంబ్లీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు జీలకర్ర రామస్వామి, నేరేడుచర్ల మండలఅధ్యక్షులు తొకళ్ళ నాగార్జున, పెద్దపంగ సురేష్‌బాబు,ప్రేమ్‌కుమార్, బొజ్జ పవన్, పిట్టా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగుల సమస్యలు వినిపించేందుకే ప్రియాంకగాంధీ సభ

నవతెలంగాణ-కోదాడరూరల్

నిరుద్యోగుల సమస్యలు వినిపించేందుకే ప్రియాంకగాంధీ సభ నిర్వహిస్తున్నామని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాను ప్రకాష్‌రెడ్డి, జిల్లాఅధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్ లు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సన్నాహక సమావేశంలో వారు మాట్లాడారు.ఈనెల 8న సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో యువతకు భరోసా కల్పించేందుకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ హాజరవుతున్న నిరుద్యోగ నిరసన సభకు కాంగ్రెస్ శ్రేణులు, నిరుద్యోగులు, యువత అధిక సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.9 ఏండ్ల పాలనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతమందికి ఉద్యోగాలిచ్చారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వతీరుతో తెలంగాణలో 40 లక్షల మంది విద్యార్థుల జీవితాలు ఆగమయ్యాయన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ కోదాడ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, రాష్ట్ర అధికార ప్రతినిధి చకిలంరాజేశ్వరరావు, మండలఅధ్యక్షులు వరప్రసాద్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కందుల కోటేశ్వరరావు, ఇర్ల సీతారాంరెడ్డి,పాలూరి సత్యనారాయణ, యడవల్లి బాల్‌రెడ్డి, షాబుద్దీన్, రేపూరి వెంకటాచారి, మాతంగి బసవయ్య, బాగ్దాద్, పిడతల శ్రీను, దాదావలి, సైదిబాబు, కూసగుంట్ల శ్రీను, కంభంపాటి శ్రీను,సులోచనరావు తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ బూత్ కమిటీ ఎన్నికలు

నవతెలంగాణ-నాగారం

మండలపరిధిలోని ఫణిగిరి, పేరబోయినగూడెం, మామిడిపల్లి గ్రామాలలో బీఆర్ఎస్ బూత్ కమిటీ ఎన్నికలను ఆ పార్టీ మండల అధ్యక్షుడు కల్లె ట్లపల్లి ఉప్పలయ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా కల్లెట్లపల్లి ఉప్పలయ్య మాట్లాడుతూ బూత్ కమిటీ ఎన్నికల నిర్వాహకులు అందర్ని కలుపుకపోతూ సమన్వయంతో బూత్ లెవెల్ ఓటర్లతో పనిచేయాలని సూచించారు.బూత్ కమిటీ ఎన్నికల నిర్వాహకులలో కష్టపడిన వారికి పార్టీలో సముచిత స్థానం ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ యారాల రాంరెడ్డి, బీఆర్ఎస్ మండల నాయకులు గుంటకండ్ల ముకుందారెడ్డి, తీగుళ్ల ప్రశాంత్, బోయిన లింగమల్లు, నాతి మహేష్,మంచినీళ్ల మహేందర్, బిల్లా సత్తిరెడ్డి, దొడ్డి కిరణ్, ఉప్పుల జార్జ్, రామ్మూర్తి, కంచుగట్ల లింగయ్య, ముక్కాల మల్లేష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-తిరుమలగిరి

తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు చింతకుంట్ల చింతయ్య అధ్యక్షతన శుక్రవారం తిరుమలగిరి పట్టణానికి చెందిన సీనియర్ బహుజన ఉద్యమ నాయకులు ఉడుగు సుధాకర్ ,తొండ గ్రామానికి చెందిన మల్లెపాక కృష్ణకు కండువా కప్పి బీఎస్పీలోకి ఆహ్వానించారు.తిరుమలగిరి మండల అధ్యక్షులుగా మల్లెపాక కృష్ణను, తిరుమలగిరి పట్టణ అధ్యక్షులుగా ఉడుగు సుధాకర్‌ను చింతయ్య అధ్యక్షతన ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన అధ్యక్షులు చింతకుంట్ల చింతయ్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎర్ర రాంబాబు, తుంగతుర్తి నియోజకవర్గ నాయకులు మందుల నాగరాజు పాల్గొన్నారు.

జేపీఎస్‌ల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-మునగాల

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ప్రధాన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాం డ్ చేశారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కా ర్యదర్శులు చేపట్టిన నిరసన దీక్షను సందర్శించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులసంఘం మండల అధ్యక్షులు ఏ.సతీష్, ఉపాధ్యక్షులు ఎం.రజిత, జే.సుధాకర్, ప్రధానకార్యదర్శి డి.వీరారెడ్డి, కోశాధికారి ఎం.బ్రహ్మారెడ్డి,కార్యవర్గ సభ్యులు అజయ్, నాగరాజు, అనిత, కవిత పాల్గొన్నారు.

అర్వపల్లి : తమను రెగ్యులర్ చేయాలని కోరుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీఓ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మె శుక్రవారం కొనసాగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నవీన్‌రెడ్డి, నారాయణమూర్తి, నెహ్రూనాయక్, రాజశేఖర్‌రెడ్డి, శ్రీనివాసరాజు, జ్యోతి, మహాలక్ష్మి, ఫర్వానా, కావ్య, మాధవిక పాల్గొన్నారు.

నూతనకల్: మండల పరిషత్ కార్యాలయం ఎదుట జూనియర్ పంచాయతీ కార్యదర్శుల శాంతియుత నిరవధిక సమ్మె కొనసాగింది.ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు గంగరాజు, ఉమేష్, వెంకట్‌రెడ్డి, తాళ్లపెల్లి వెంకన్న,మధుసూదన్‌రెడ్డి, శ్రీనాథ్, వినోద, శృతి, సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.



మునగాలలో..



అదనపు జూనియర్ సివిల్‌జడ్జిగా భవ్య

నవతెలంగాణ-కోదాడరూరల్

నిజామాబాద్‌లో జూనియర్ సివిల్ జడ్జిగా కె.భవ్య పనిచేస్తూ బదిలీపై కోదాడ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జిగా బాధ్యతలు శుక్రవారం చేపట్టారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఘనస్వాగతం పలికి ఆమెను సత్కరించారు.ఈ కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ నాగార్జున, ప్రధాన కార్యదర్శి శరత్‌బాబు, ట్రెజరర్ ఎస్‌జే పాషా, ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



అభివృద్ధిని ఓర్వలేకే అసత్యఆరోపణలు

నవతెలంగాణ-మద్దిరాల

తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధిని చూసి ఓర్వలేకే ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌పై ప్రతిపక్షాలు అభాండాలు వేస్తున్నాయని బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గోల్కొండ మల్లేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.శుక్రవారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.గత ప్రభుత్వాలు ఈ నియోజకవర్గాన్ని ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు.కానీ నేడు ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌ను ఎదుర్కోలేక లేనిపోని ఆరోపణలు చేస్తున్నాయని ఆరోపించారు.రాబోయే ఎన్నికల్లో ప్రతిపక్షాలకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.ఇప్పటికైనా ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు.వచ్చే ఎన్నికల్లో కూడా గాదరికిశోర్‌కుమార్ ఎమ్మెల్యేగా గెలవడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నవీల మల్సూర్,కొమ్ము రాజు, వేంపటి మల్లేశ్,ఉబ్బాని జ్ఞానసుందర్, అంజపెల్లి వెంకన్న, శరమల్ల మైసయ్య, కొండ నగేష్,మీసాల ఉపేందర్, పోయిలపాక గణేష్, కొమ్ము వెంకన్న, తదితులు పాల్గొన్నారు.

మొక్కలను కాపాడుకోవాలి

నవతెలంగాణ-అర్వపల్లి

పర్యావరణ పరిరక్షణ కాపాడుకోవాలంటే ప్రతిఒక్కరూ మొక్కలను కాపాడుకోవాలని మండల ప్రత్యేక అధికారి రామారావు నాయక్ అన్నారు. శుక్రవారం గ్రీన్ డేని పురస్కరించుకొని మండల కేంద్రంలోనూ మండల పరిధిలో కుంచమర్తి గ్రామంలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఉపేందర్ రావు. పంచాయతీ కార్యదర్శులు నాగయ్య రవీందర్‌రెడ్డి ఉన్నారు.

రహదారికి తాత్కాలిక మరమ్మతులు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలంలోని పొట్లపహాడ్ గ్రామంలోని 4 వార్డులోని వీధిలో వర్షం కారణంగా రహదారిపై గుంతలేర్పడ్డాయి. వార్డు ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఆ వార్డుసభ్యులు మేకపోతుల దుర్గభవానిజానయ్య తక్షణమే స్పందించి సొంత ఖర్చుతో రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు చేయించారు.ఈ కార్యక్రమంలో పెరుగు లక్ష్మి, సంధ్య, చంద్రమ్మ, లింగయ్య, సోషల్ మీడియా యల్లంల నగేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



జెడ్పీ సీఈవో ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-మోతె

మండలపరిధిలోని రాఘవపురం గ్రామంలోని వననర్సరీని జెడ్పీ సీఈఓ జి.సురేష్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీలో మొక్కలు చనిపోకుండా చూడాలన్నారు. ఏఒక్క మొక్క చనిపోయినా సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఆయన వెంట ఎంపీడీఓ వెంకటాచారి, సర్పంచ్ గుండాల గంగులు, పంచాయతీ కార్యదర్శి స్వప్న, ఫీల్డ్ అసిస్టెంట్ దుశ్చర్ల మల్లయ్య ఉన్నారు.



ఘనంగా బుద్ధ పూర్ణిమ కార్ల్‌మార్క్స్ జయంతి

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలకేంద్రంలోని పూలేఅంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం జంబుసమితి, సామాజిక తెలంగాణ ఆధ్వర్యంలో ఘనంగా గౌతమ బుద్ధుని కారల్ మార్క్స్ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య, జంబు సమితి రాష్ట్ర కన్వీనర్ పత్తేపురం యాదగిరి,సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి ఎల్లాంల యాదగిరి, సీపీఐ మండల కార్యదర్శి తీపిరాల శ్రీకాంత్, కనుక అశోక్,సత్తయ్య , సైదులు, పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.



కూచిపూడి గ్రామంలో కంటివెలుగు కార్యక్రమం

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని కూచిపూడి గ్రామంలో కంటివెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ కంటి సమస్యలతో ఆర్థిక లేమితో ప్రజలు పడుతున్న అవస్థలు గమనించి ముందు చూపుతో కంటివెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మండలపు కృష్ణ కుమారి, సర్పంచ్ శెట్టి సురేష్ నాయుడు,ఎంపీఓ తుమ్మల నాగేశ్వరరావు, వార్డు సభ్యులు షేక్అబ్దుల్ నబీ, గ్రామ నాయకులు చాపతిరుపతయ్య, శిరంశెట్టి బాబూరావు,శెట్టి రామారావు,రెడ్డిపూడి ఆనంతరామయ్య,ఇన్‌చార్జి కార్యదర్శి రవినాయక్ పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలుకేంద్రం పరిశీలన

నవతెలంగాణ-ఆలేరు రూరల్

మండలంలోని శారాజిపేట గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏడిప వెంకటేశ్వరరావు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షానికి దాన్యం తడవకుండా జాగ్రత్తగా టార్పిండు కప్పుకోవాలన్నారు రైతులకు మరియు సెంటర్ ఇన్చార్జి లకు సూచనలు ఇచ్చారు .అనంతరం గన్ని బ్యాగుల వివరాలు ధాన్యం ఎంత కాంట అయింది రికార్డులను పరిశీలించారు .ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ నాగార్జున రైతులు తదితరులు పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-మోత్కూర్

మున్సిపాలిటీ పరిధిలోని సుందరయ్య కాలనీకి చెందిన వల్లాల రామకృష్ణ వాటర్ ట్యాంక్ పై నుండి కిందపడి తీవ్రగాయాలతో మంచానికే పరిమితం కాగా శుక్రవారం కాంగ్రెస్ నాయకుడు బాదే లక్ష్మీనారాయణ పరామర్శించి 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కారుపోతుల వెంకన్న గౌడ్, నాయకులు గంగదేవి మహేష్, కూరేళ్ల క్రిష్ణ, చామకూర వెంకన్న, అన్నెబోయిన పరమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికుల దీక్షకు సంఘీభావం తెలిపిన నారాయణరెడ్డి

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

పోచంపల్లి మున్సిపల్ కేంద్రంలోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద చేనేత జన సమాఖ్య అధ్వర్యంలో శుక్రవారం చేనేత కార్మికుల సమస్యలపై దీక్ష కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు గూడూరు నారాయణ రెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు కర్నాటి పురుషోత్తం, గౌరవ అధ్యక్షులు వేశాల మురళి, పద్మశాలి కార్మిక సంఘం అధ్యక్షురాలు మెరుగు శశి కళ, బిజెపి నాయకులు గంజి బస్వాలింగం, సంఘం మాజీ అధ్యక్షులు భారత వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారు..



అక్కంపల్లిలో కంటి వెలుగు

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలపరిధిలోని అక్కంపల్లి గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని శుక్రవారం గ్రామ సర్పంచ్ గుడిసె రాజేశ్వరి నరసింహ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నోముల మల్లేష్ యాదవ్, డాక్టర్ జ్యోతి, తేజస్విని, కయముద్దీన్, ఏఎన్ఎం లు లక్ష్మీ, పద్మావతి, వార్డ్ మెంబర్స్, కో ఆప్షన్ మెంబెర్స్ దేశి రెడ్డి వీరారెడ్డి, కనక బోయిన నరసింహ, కేశ బోయిన రాణి, విబికే.సరళ, అంగన్వాడి టీచర్ మంజుల గ్రామ ప్రజలు కార్యక్రమంలో పాల్గొన్నారు.



రైతన్నలకు అండగా సీఎం

• పీఏసీఎస్ చైర్మెన్ జక్కిడి జంగారెడ్డి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

అకాల వర్షాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకుండా మొండి వైఖరి అవలంబిస్తుంటే తడిసిన ప్రతి గింజను కొంటానని సీఎం కేసీఆర్ రైతన్నలకు అండగా నిలుస్తున్నారనీ పీఏసీఎస్ చైర్మెన్ జాకిడి జంగారెడ్డి అన్నారు. మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు పీఏసీఎస్ చైర్మెన్ జక్కిడి జంగారెడ్డి శుక్రవారం మండలంలోని జనగాం, నారాయణపురం, గుడిమల్కాపురం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాదారు.రైతులు ఆందోళన చెందవద్దని ప్రతి గింజనూ కచ్చితంగా కొనుగోలు చేస్తామని భరోసా కల్పించారు. రైతులు తాలు లేకుండ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. వరి ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత వారం రోజులలో రైతుల బ్యాంక్ అకౌంట్లో డబ్బులు జమ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ బొడ్డుపల్లి గాలయ్య, రైతులు పాల్గొన్నారు.

జేపీఎస్‌లను వెంటనే రెగ్యులర్ చేయాలి

• సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు

నవతెలంగాణ-భువనగిరి

గ్రామాలలో పనిచేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు వెంటనే రెగ్యులర్ చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరిపాండు అన్నారు. శుక్రవారం ఆ సంఘం ఆధ్వర్యంలో భువనగిరి మండల పంచాయతీ కార్యాలయం ముందు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులను నాలుగు సంవత్సరాలు నుండి రెగ్యులరేషన్ చేయకుండా వెట్టిచాకిరి చేయించుకుంటున్నదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం మొండివైఖరి వీడి పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న న్యాయమైన సమస్యల పట్ల సమ్మె పట్ల సానుకూలంగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ నాయకులు చంద్రయ్య జూనియర్ పంచాయతీ కార్యదర్శిలు పాల్గొన్నారు

యాదగిరిగుట్టరూరల్ : యాదగిరిగుట్ట ఎంపీడీవో కార్యాలయం ముందు, శుక్రవారం జూనియర్, అవుట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మె శుక్రవారం 8వరోజు కొనసాగింది. ఈ సమ్మెకు యాదగిరిగుట్ట జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, చొల్లేరు సర్పంచ్ బీరయ్యలు మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షులు వెంకటరమణ, ఉపాధ్యక్షుడు రామచంద్ర, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఎం నరేష్, ఈ ఉపేష్, ఏ సిద్ధులు, కే రాజేష్, వి అనురాధ, బి రాజు, కే పద్మ పి గణేశు, జి సుజాత, జి శ్రావణ్, ఏ దివ్య తదితరులు పాల్గొన్నారు.



భువనగిరిలో...

ఆలేరు రూరల్ : మండలంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు జూనియర్ పంచాయతీ కార్యదర్శుల శాంతియుత నిరవధిక సమ్మె 8వ రోజుకు చేరుకుంది ఈ సమ్మెకు మండలంలో పలు గ్రామాల సర్పంచులు సంఘీభావం తెలిపారుఈ కార్యక్రమంలో సర్పంచులు ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ,బండ పద్మ పర్వతాలు, కోటగిరి జయమ్మ బైరపాక లక్ష్మి పండరి మహేందర్ రెడ్డి ,మాజీ వైస్ ఎంపీపీ కోరికొప్పుల కిష్టయ్య, కొల్లూరు గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం వెంకట పాపిరెడ్డి, నాయకులు శ్రీధర్ ,పంచాయతీ కార్యదర్శులు మహేందర్, మల్లేష్ ,రాహుల్ రెడ్డి ,స్వప్న, ఇందిరా, మీనా, శ్రీలత ,సర్వర్ నాయక్ ,తిరుమల చారి, కనకరాజు, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వానికి జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తగిన బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ సాల్వేరు అశోక్, పట్టణ అధ్యక్షుడు ఎండి.జమీరొద్దిన్ అన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తమ సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు శుక్రవారం ఆయన సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండ్లపల్లి బాలయ్య, కంచి మల్లేశం, సంగిశెట్టి బాబు, తదితరులు పాల్గొన్నారు.

మోత్కూర్ : జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ప్రొబేషన్ కాలం ముగిసినందున ప్రభుత్వం వెంటనే వారిని రెగ్యులర్ చేయాలని సీపీఐ(ఎం) మోత్కూర్ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు కోరారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు 2019 ఏప్రిల్ నుండి విధులు నిర్వహిస్తున్నారని, నోటిఫికేషన్ ప్రకారం వారి ప్రోబేషన్ కాలం గత ఏడాది ఏప్రిల్ నాటికే ముగిసిందని తెలిపారు. ప్రభుత్వం వారిని రెగ్యులర్ చేయకపోగా ప్రొబేషన్ కాలాన్ని మరో ఏడాది పెంచుతూ జీవో ఇవ్వడం అన్యాయమన్నారు. రాష్ట్రంలో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ వ్యవస్థ ఉండకూడదని చెప్పిన సీఎం కేసీఆర్ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మోసం చేయడం తగదన్నారు.

వైభవంగా మల్లికార్జున స్వామి కల్యాణం

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండల పరిధిలోని అరూర్ గ్రామంలో యాదవ సంఘం ఆరాధ్య దైవమైన మల్లికార్జున స్వామి వారి కల్యాణ వేడుకలు యాదవ సంఘం అధ్యక్షులు ఆవుల స్వామి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించినారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఆవుల స్వామి ,మత్స్య గిరి గుట్ట మాజీ డైరెక్టర్ కసర బోయిన లింగయ్య, గోడ్డేటి సత్యం, రామకోటి, మహేష్ ,నవీన్ రమేష్, సత్తయ్య మర్రి ముత్యాలు,మత్స్యగిరి,యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులు ఎన్ని యాత్రలు చేసినా ప్రజలు నమ్మరు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

కాంగ్రెస్ నాయకులు ఎన్ని యాత్రలు చేపట్టిన వారు చెప్పే మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని బీఆర్ఎస్ పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి ప్రధాన కార్యదర్శి పేరబోయిన సత్యనారాయణ అన్నారు.శుక్రవారం పట్టణంలో వారు విలేకరులతో మాట్లాడుతూ స్వలభాల కోసమే కాంగ్రెస్ నాయకుడు బీర్ల ఐలయ్య ఎమ్మెల్యే దంపతులపై అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు .అక్రమ దందాలకు పాల్పడి రాజకీయాలు చేస్తున్న బీర్ల ఐలయ్యకు గోంగిడి దంపతులను విమర్శించే స్థాయి లేదన్నారు .ఉద్యమ నాయకుడైన కర్రే వెంకటయ్యని కూడా విమర్శించే స్థాయి కాంగ్రెస్ నాయకులకు లేదన్నారు. ఇప్పటికైనా ఆ పార్టీ నాయకులు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని తమ పార్టీ కార్యకర్తలు సహనాన్ని పరీక్షించొద్దని తెలిపారు.ప్రమోషన్ రాజకీయాలు చేస్తున్న ఐలయ్యకు సొంత పార్టీలోనే ఐక్యత లేదని విమర్శించారు .ఎవరేన్ని కుట్రలు పడిన రాబోయే ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గొంగిడి సునీత మహేందర్రెడ్డి మళ్లీ ఎమ్మెల్యేగా గెలవడం ఖాయం అన్నారు ఈ సమావేశంలో టిఆర్ఎస్ యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు ముక్యర్ల సతీష్ యాదవ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బూడిద ఐలయ్య ,నాయకులు నరసింహారెడ్డి ,బాలయ్య ,కీసరి బాలరాజ్ ,గ్యారపాక క్రాంతి ,సహదేవ్ ,శివరాత్రి మహేష్ పాల్గొన్నారు.

కారల్‌మార్క్స్ జయంతి

నవతెలంగాణ-మోత్కూర్

కారల్ మార్క్స్ 205 వ జయంతి సందర్భంగా మున్సిపల్ కేంద్రంలోని కేఆర్ భవన్ లో శుక్రవారం సీపీఐ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి , జిల్లా కార్యవర్గ సభ్యుడు చెడే చంద్రయ్య, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాశికంటి లక్ష్మీనర్సయ్య, , మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, గీత పనివారల సంఘం జిల్లా అధ్యక్షుడు చాపల అంజయ్య, పట్టణ కార్యదర్శి పులకరం మల్లేష్, బీసీ సాధన సమితి మండల అధ్యక్షుడు పెండెం వెంకటేశ్వర్లు, నాగయ్య, చిప్పలపల్లి ప్రశాంత్, కడమంచి వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సమస్యలు తలెత్తకుండా చర్యలు

నవతెలంగాణ-ఆలేరు టౌన్

ఆలేరు వ్యవసాయ మార్కెట్, ఐకెపి కొనుగోలు కేంద్రాల వద్ద ఆవరణలో ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు పిఏసిఎస్ , సీఈవో హిందురి వెంకటరెడ్డి శుక్రవారం తెలిపారు. పిఏసిఎస్ ఆలేరు ఆధ్వర్యంలో ఆలేరు పట్టణం,బహదూర్ ,పేట సాయి గూడెం, మండలంలోని మదనపల్లి కందిగడ్డ తండా, గుల్లగూడెం, టంగుటూరు గ్రామాల చెందిన దాదాపు 100 మంది రైతుల వద్ద 14000 బస్తాల వరకు ధాన్యం కొనుగోలు నిర్వహించడం జరిగిందన్నారు. ఆలేరు మార్కెట్ సెక్రెటరీ కే చంద్రశేఖర్ మార్కెట్ ఆవరణలో కొనుగోలను పర్యవేక్షిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సూపర్వైజర్ శ్రీనివాస్ , పిఏసిఎస్ ఇన్చార్జ్ గుండుక శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ సిబ్బంది ఆంజనేయులు, సలీం, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ లో వడ్ల కొనుగోలను పరిశీలించిన బీఎస్పీ నాయకులు

ఆలేరు వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం బిఎస్పి నియోజకవర్గ ఇన్చార్జ్ మోరిగాడు శ్రీశైలమ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సమస్యలు తలెత్తకుండా చూడాలని మార్కెట్ సిబ్బందిని పిఎసిఎస్ అధికారులను కోరారు.తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి మండల అధ్యక్షులు సంఘీ నవీన్ నాయకులు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన అగ్రిమెంట్ జరుగుతుంది

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరులో శుక్రవారం ప్రీమియర్ ఎక్స్పోసిస్ లిమిటెడ్ కంపెనీలో 11వ వేతన ఒప్పందం గురించి టిఆర్ఎస్‌కెవి యూనియన్ అధ్యక్షులు గొంగిడి మహేందర్ రెడ్డి ఫ్యాక్టరీ గేట్ మీటింగ్ లో మాట్లాడుతూ గతంలో జరిగిన అగ్రిమెంట్స్ కంటే మెరుగైన అగ్రిమెంట్ జరుగుతుంది అని చెప్పినారు. కార్మికుల ఆమోదంతోనే సంతకాలు చేస్తాం అని చెప్పినారు. గతంలో ఇతర యూనియన్లు 9 అగ్రిమెంట్లలో 9000 పెంచగలిగితే పది, పదకొండు వేతన ఒప్పందం రెండు అగ్రిమెంట్లలో 11500 టి ఆర్ ఎస్ కే వి యూనియన్ పెంచింది, గతంలో ఏ అగ్రిమెంట్ కూడా 20 నెలలు పట్టింది కానీ మేము 11వ అగ్రిమెంట్ 12 నెలల్లోనే పూర్తి చేసినం అని అన్నారు. ఐ ఎన్ టీ యు సి అధ్యక్షులు ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ ఆ గ్రేట్ మొత్తం గొంగిడి మహేందర్ రెడ్డి కే దక్కింది అన్నారు. ఈఐ ఎన్ టీ యు సి యూనియన్ నాయకులు రాజిరెడ్డి, సిద్ధులు కూడా అగ్రిమెంట్ చర్చల్లో పాల్గొని మాకు పూర్తిగా సహకరించినారు అన్నారు. ప్రతి కార్మికునికి ఒక సంవత్సరం పూర్తి చేసిన కార్మికునికి పెంచిన జీతం 5261 రూపాయలు పెంపు, 34 సంవత్సరాల సీనియర్ కలిగిన కార్మికుని వేతనం పెంపు 6251 రూపాయలు పెంపు, టూర్ అలవెన్స్ కింద 750 రూపాయలు పెంపు, పండగ అలవెన్స్ కింద 2500 రూపాయలు పెంపు, ట్రైని కార్మికుల జీతం 3000 రూపాయలు పెంపు, కంపెనీలో పని చేసే కార్మికుడు చనిపోతే అంత్యక్రియల ఖర్చులను కోసం 15 వేల రూపాయలు గ్రాంట్ గా నూతనంగా తీసుకురావడం జరిగింది, అగ్రిమెంట్ వర్తించని ఏడు కార్మికులకు 60 శాతం అలవెన్స్ లతోపాటు అదనంగా బేసిక్ లో 600 రూపాయలు కలపడం జరుగుతుంది, నష్టపోయిన కార్మికులకు స్కేల్ ఎక్స్చేంజ్ ఇస్తారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్కెవి వర్కింగ్ ప్రెసిడెంట్ జి రమేష్, టిఆర్ఎస్కెవి యూనియన్ జనరల్ సెక్రెటరీ పి ఆదాం, ఐ ఎన్ టి యు సి జనరల్ సెక్రెటరీ పి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇస్మాయిల్ మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

టీపీఆర్పీఏ జిల్లా కమిటీ సభ్యులు ఎండి.ఇస్మాయిల్ గురువారం అర్ధరాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. శుక్రవారం ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కడారు రమేష్ బాబు, బొమ్మ కంటి బాలరాజు, ఇతర సభ్యులు ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంతాపం ప్రకటించిన వారిలో పి .రాజయ్య ,కే సత్తయ్య ,జీ .లక్ష్మీనారాయణ,, వి. ఆనందం ,,బి. రాజ మల్లయ్య,వి యాదగిరి ఉపాధ్యాయుడు ఎండి కాజా అలీ తదితరులు ఉన్నారు.

స్టడీ మెటీరియల్ ఉచితంగా పంపిణీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలకేంద్రంలో శుక్రవారం, మహా బోధి కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో శ్రీ రామకృష్ణ విద్యాలయం ఆవరణలో ఆలేరు వారి ఆధ్వర్యంలో. గత 20 రోజుల నుండి. పాలిటెక్నిక్ గురుకులం, టీఎస్ ఆర్ జె సి, ఎంట్రన్స్ కోచింగ్ తీసుకుంటున్న .24. మంది.విద్యార్థిని విద్యార్థులకు, బీఆజియి ఎస్ , స్టడీ మెటీరియల్, కీర్తిశేషులు, వాంకుడోత్. వీరభద్రరావు జ్ఞాపకార్థంగా పాఠశాల కరస్పాండెంట్ బండి రాజుల శంకర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహా బోధి కోచింగ్ సెంటర్ డైరెక్టర్ తమ్ముడి పద్మారావు,సంఘం కార్యదర్శి మూడవత.రవీందర్ నాయక్, గొల్లపల్లి .బాబు, మార్గం. శ్రీనివాస్, రాజ్ కుమార్, నగేశ్. తదితరులు పాల్గొన్నారు.

క్రమబద్ధీకరణ రాజ్యాంగవిరుద్ధం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న జూనియర్ లెక్చరర్లు, డిగ్రీ కళాశాలల లెక్చరర్ల క్రమబద్ధీకరణ రాజ్యాంగ విరుద్ధమని నిరుద్యోగ జేఏసీ చైర్మెన్ పాల్వాయి రవి, టీఎల్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుక్క సైదులు అన్నారు. లెక్చరర్ల గ్రామపద్ధీకరణ నిలిపివేయాలని కోరుతూ శుక్రవారం డీఐఈఓకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రమబద్ధీకరణ రాజ్యాంగ విరుద్ధమని హైకోర్టు ఉత్తర్వులను పరిగణలోకి తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి కాంట్రాక్టు లెక్చరర్ల క్రమబద్ధీకరణను నిలిపివేయాలని కోరారు. నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేస్తామని చెప్పి నేడు కాంట్రాక్టు లెక్చరర్లను రెగ్యులర్ చేయడం సమంజసం కాదన్నారు. ఇప్పటికైనా క్రమబద్ధీకరణను నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నిరుద్యోగులు, ప్రైవేట్ లెక్చలర్ల ఆధ్వర్యంలో మరో ఉద్యమం చేయక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ ఆధ్యాపకుల



అసోసియేషన్ నాయకులు ఎం. జానయ్య, చెన్నగోని ఉమా శంకర్‌గౌడ్, జిల్లా రమేష్, బీ. అశోక్, శ్రీనివాసులు, శ్రీలత, కృష్ణవేణి, ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

7న భువనగిరిలో జరిగే కార్మిక గర్జన బహిరంగసభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఈ నెల7న భువనగిరిలో జరిగే కార్మిక గర్జన బహిరంగసభను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యురాలు బోడ భాగ్య ఆ సంఘం జిల్లా నాయకులు మొరిగాడిరమేష్ అన్నారు . ఆలేర్ పట్టణంలో శుక్రవారం సభ విజయవంతం కోరుతూ బజారు హమాలి కార్మికులతో కలిసి కరపత్రం విడుదల చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 7న జిల్లా కేంద్రమైన భువనగిరి ప్రిన్స్ చౌరస్తా వద్ద కార్మిక గర్జన బహిరంగ సభ నిర్వహిస్తున్నామని చెప్పారు.బహిరంగ సభలో హమాలీ కార్మికులు సాధించుకోవాల్సిన వెల్ఫేర్ బోర్డు సంక్షేమ పథకాలు, కార్మికులు సాధించుకునేందుకు , అధిక సంఖ్యలో పాల్గొనాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగిరేకుల సత్యనారాయణ,గోపాల జగన్, ఎగ్గిడి అయిలయ్య, చిమ్మి సుధాకర్,సున్నం బాలరాజు, మార్కెట్ హమాలీ గుజ్జ ఐలయ్య,డికొండ నర్సయ్య, క్రిష్ణ, పుప్పాల నాగయ్య, సిద్దులు, మడిపల్లి బిక్షపతి, మంగ శ్రీను, ప్రభాకర్ ,ప్రశాంత్, నరసయ్య, లక్ష్మణ్, జన్నేసిదులు, సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్ : ఈనెల 7న జిల్లా కేంద్రం భువనగిరిలో జరిగే కార్మిక గర్జన బహిరంగ సభను జయప్రదం చేయండి అని సిఐటియు మండల కన్వీనర్ గారి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, సందర్భంగా మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ వర్కర్ల సమక్షంలో కరపత్రాన్ని విడుదల చేశారు, అనంతరం ఆయన మాట్లాడుతూ ఆశాలకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని పక్క రాష్ట్రంలో ఇస్తున్నట్టుగా స్థిర వేతనం 10000 చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న ఆరు నెలల పిఆర్సి డబ్బులను వెంటనే చెల్లించాలని ఆశలపై పని భారం తగ్గించాలని ఎస్ఐ పిఎఫ్ సౌకర్యం కల్పిస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశాలు ఉప్పలమ్మ, భవాని, బాలమణి, సందెల పుష్ప, బానోతు కమల, ధీరావత్ లత, ఇందిరా, సులోచన, సుజాత, ధనలక్ష్మి, మైలారం లక్ష్మి, అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

దీక్షకు సంఘీభావం ప్రకటించిన మంగ నరసింహులు

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం వెంటనే గెజిట్‌ను విడుదల చేయాలని కోరుతూ చేస్తున్న రిలే నిరాహార దీక్ష శుక్రవారం 269వ రోజుకు చేరుకుంది. ఈ దీక్షకు సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు మంగ నర్సింహులు సంఘీభావం ప్రకటించారు. ఆయన సందర్భంగా మాట్లాడుతూ ప్రజల న్యాయమే డిమాండ్ ను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో ఆ పార్టీ యాదగిరిగుట్ట మండల కార్యదర్శిపోశెట్టి చల్లూరిచిన్నపోచయ్య, కలకుంట్లకొమురయ్య, బండిరీరాజు ,కటకంగనేష్ ,కటకంగణేష్, కుందనపల్లిరాజు, కటకంశివ, రచ్చనర్సింహులు, తుంగుదగిరి, గణపురంనర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

భవననిర్మాణ కార్మికుల సమస్యలపై ఉద్యమించాలి

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమ చట్టాలు అమలు చేయాలని సీటీయూ జిల్లా నాయకులు కొంగరి మారయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని జనగాం గ్రామంలో నూతనంగా నిర్మించిన సీటీయూ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.నిర్మాణరంగ కార్మికుల ఐక్యంగా ఉండి హక్కులను సాధించు కోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారుఈ కార్యక్రమంలో మంచాల లింగస్వామి, చంద్రయ్య ,మంచాలు ఏసు, మంచాల ఐలయ్య, బైకని మల్లేష్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.





అవినీతి పాలనకు చరమగీతం పాడాలి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

రాష్ట్రంలో అవినీతి పాలనకు చరమగీతం పాడాలని కాంగ్రెస్ సీఎల్పీనేత బట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం పీపుల్స్ మార్చ్ 50రోజు 616 కిలోమీటర్లు.పాదయాత్ర పోచంపల్లి మండలం పెద్ద రావులపల్లి, గోస్కొండ, రేవనపల్లి, పోచంపల్లిలో కొనసాగింది. ఆయా గ్రామాలలో డీసీసీ జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి. ఆధ్వర్యంలో ప్రజలు పాదయాత్ర బృందానికి.అడుగడుగున స్వాగతం పలికారు. ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి బట్టి విక్రమార్క ప్రసంగించారు. ప్రజలకు బుక్కెడు అన్నం ఉండడానికి గుడిసె. గుడ్డ అవసరమైనందున గుడ్డలను తయారు చేసే నేతన్నలకు ప్రోత్సహించేందుకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ముందుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ జెండాలోనే నూలు ఉడికే చెరుకు ఉందని కాంగ్రెస్ పార్టీకి నేతన్నలకు విడదీయని అనుబంధం ఇదే సంకేతమన్నారు. చేనేత వస్త్రాలు విక్రయించడానికి ప్రభుత్వం తరపున రాయితులు ఇవ్వడంతో పాటు ప్రోత్సాహం కలిగిస్తామన్నారు. అకాల వర్షాలకు తడిసి ముద్దయి మొలకలు వచ్చాయని రైతులు కంటతడి పెడుతున్నారన్నారు.పక్క రాష్ట్రం ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మద్దతు ధర కంటే 500 రూపాయలు అదనంగా క్వింటాకు ఇచ్చి కొనుగోలు చేస్తున్న పరిస్థితి రాష్ట్రంలో ఎందుకు ఇవ్వడంలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఈ ప్రాంత సమస్యలను, చేనేత కార్మికుల సమస్యలు, పిల్లాయిపల్లి కాలువ రసాయనపరిశ్రమలు రైతంగం ఎదుర్కొంటున్న సమస్యలపై బట్టి విక్రమార్కకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వీఓఏల నిరసన ర్యాలీకి సంపూర్ణమద్దతు

నవతెలంగాణ-నకిరేకల్

వీఓఏల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 19 రోజులుగా నిర్వహిస్తున్న సమ్మెకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం టీపీసీసీ మాజీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ మద్దతు తెలిపారు. అనంతరం వారికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేతేపల్లి సింగిల్ విండో చైర్మెన్ బోళ్ల వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొబ్బిలి నరసింహారెడ్డి, ఎండీ. యూసుఫ్, దీకొండ ధనమ్మ, చెనగోని రాజశేఖర్ గౌడ్, వంటెపాక నక్షత్, పందిరి సతీష్, నల్గొండ మహేష్, నల్గొండ సాయి, వివోఏలు పాల్గొన్నారు.

భావోజీ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం

చందంపేట:మండలంలోని కొత్త తెల్దేవరపల్లి గ్రామంలో నూతనంగా ప్రతిష్ఠించిన భగవాన్ సాద్ మహారాజ్ భగవాన్ భావోజీ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దల ప్రత్యేక ఆహ్వానం మేరకు హాజరైన బీఆర్ఎస్ నాయకులు, ఎంపీపీ జాన్ యాదవ్, మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నర్సింహ, మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్ హాజరయ్యారు. అనంతరం ఆలయ పూజారి గిరిజన సాంప్రదాయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అతిథులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేతావత్ లక్ష్మణ్ నాయక్, సర్పంచ్ పాపానాయక్, బాలునాయక్, మహాలక్ష్మయ్య మాజీ ఎంపీటీసీ, పిక్య నాయక్, ఎంపీటీసీ బిక్కునాయక్, నేనావత్ భరత్, గ్రామ పెద్దలు, యువకులు ప్రజలు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

చెన్నకేశ్వర స్వామి దేవాలయ ప్రారంభం

నవతెలంగాణ-చందంపేట

మండలంలోని పోలేపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన చెన్నకేశ్వర స్వామి దేవాలయ ప్రారంభోత్సవం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పీసీసీ సభ్యులు అఖిల భారత ఆదివాసి జాతీయ కాంగ్రెస్ కోఆర్డినేటర్ నేనావత్ కిషన్ నాయక్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధి కోసం బీఆర్ఎస్

నవతెలంగాణ -ఆలేరురూరల్

రాష్ట్రంలో అభివృద్ధి బాగుందన్న ఉద్దేశంతో దేశంలో అభివృద్ధి చేయాలని దృఢ సంకల్పంతో సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ఏర్పాటు చేశారని మాజీ ఎంపీటీసీ మామిడాల అంజయ్య అన్నారు .శుక్రవారం మండలంలోని కొలనుపాక గ్రామంలో జైన మందిర్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక సంక్షేమ ఫలాలు ప్రవేశపెట్టడంతో కొన్ని రాష్ట్రాలు సీఎం కేసీఆర్ పాలన కోరుకుంటున్నారని తెలిపారు. దేశంలో ప్రధానమంత్రి సీఎం కేసీఆర్ అవడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పరిధి సంతోష్ ,వార్డు సభ్యులు జంగ పరశురాములు, బల్లెపు సంతోష్, నరసింహ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా బాలనర్సింహాస్వామి స్వామి కల్యాణం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

బాల నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం శుక్రవారం నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. దౌలతాబాద్ వాసుదేవ శర్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ జడల ఆది మల్లయ్య, మున్సిపల్ వైస్ చైర్మెన్ కూరెళ్ల లింగస్వామి, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, జిట్ట పద్మా బొందయ్య, పందిరి గీతా రమేష్, దేవస్థానం చైర్మెన్ కాకులారపు బొర్రారెడ్డి, షీలా సత్యనారాయణ, గంటా శ్రీనివాసరెడ్డి, జగిని బిక్షంరెడ్డి, దాసరి నరసింహ, కోనేటి ఎల్లయ్య పొన్నం లక్ష్మయ్య, జిట్ట చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణంలోని 5వ వార్డుకు చెందిన గుండె నరసింహయాదవ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఐదవ వార్డు కౌన్సిలర్ జడల పూలమ్మ చిన్న మల్లయ్య శుక్రవారం ఆయన కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు ఏళ్ల చంద్రశేఖర్ యాదవ్, డైరెక్టర్ నక్కన బోయిన రాజయ్యయాదవ్, జంపాల వెంకన్న, చెరుకుపల్లి శ్రీశైలం, జడల మల్లేష్, ఆవుల సతీష్, మిర్యాల గణేష్, నారబోయిన నరేష్ తదితరులు పాల్గొన్నారు.

కరెంట్ షాక్‌తో గేదె మృతి

నవతెలంగాణ-నల్లగొండ

కరెంట్ షాక్‌తో గేదె మృతి చెందిన సంఘటన గురువారం తిప్పర్తి మండల పరిధిలో జరిగింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. తిప్పర్తి మండల పరిధిలోని తానేదారుపల్లి గ్రామానికి చెందిన నల్లబోతు మధు వ్యవసాయం చేసుకుంటూ జీవనోపాధి కోసం గేదెలను పెంచుకుంటున్నాడు. గురువారం వర్షంతోపాటు గాలి దుమారం రావడంతో పొలాలలో ఉన్న విద్యుత్ వైరు తెగి కిందపడిపోయింది. మధుకు సంబంధించిన గేదే పొలానికి మోత కోసం వెళ్లగా కిందపడిపోయిన విద్యుత్ వైరుకు తగిలి విద్యుత్ షాక్‌తో అక్కడికక్కడే మృతి చెందింది. సుమారు రూ.50వేల ఆస్తి నష్టం జరిగిందని, అధికారులు, ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

రిలే నిరాహార దీక్షకు వృద్ధుల మద్దతు

నవతెలంగాణ-మునుగోడు

మండలంలోని కిష్టాపురం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఫార్మా కంపెనీ అనుమతులు రద్దు చేయాలని ఫార్మా కంపెనీ వ్యతిరేకంగా చేపడుతున్న రిలే నిరాహార దీక్షకు వృద్ధులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఫార్మా వ్యతిరేక కమిటీ అధ్యక్షులు ఎంపీటీసీ భీమనపల్లి సైదులు మాట్లాడుతూ పాడిపంటలను పచ్చటి పల్లెలను విషవాయువులను వెదజల్లే ఫార్మా కంపెనీల ఏర్పాటుకు టీపాస్ ద్వారా ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫార్మా వ్యతిరేక కమిటీ గ్రామ అధ్యక్షులు నందిపాటి వెంకన్న, వార్డు మెంబర్లు మునుకుంట్ల భూపాల్, పంతంగి రవి, బూజునూరి వెంకట్ రెడ్డి, సిగ్గుమెట్ల నరసింహ, మునుకుంట్ల అంజయ్య, ఉమ్మెత్తల పిచ్చయ్య, మేదరి నరసింహ, జాజుల వెంకటయ్య, వడ్డేపల్లి పర్వతాలు, బైరెడ్డి యాదగిరిరెడ్డి, వేముల నరేష్, మునుకుంట్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

బుద్ధపూర్ణిమ జయంతి

నవతెలంగాణ-నాగార్జునసాగర్

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన నాగార్జునసాగర్‌లోని బుద్ధవనంలోని బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 2,567వ బుద్ధ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే నోముల భగత్, బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లెపల్లి లక్ష్మయ్య, బౌద్ధ భిక్షువులు పాల్గొని బుద్ధుని పాదాల వద్ద పుష్పాంజలి ఘటించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అందులో భాగంగా శుక్రవారం హైదరాబాద్‌లోని హుస్సేన్ సాగర్‌లో ఉన్న బుద్ధుని విగ్రహం వద్ద జయంతి వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా హైదరాబాద్ 125 అడుగుల అంబేద్కర్ స్టాచ్యూ నుండి నాగార్జున సాగర్ బుద్ధవనం వరకు దాదాపు 200 కార్ల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ సుఖదియో తొరాట్, రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మారెడ్డి, వైస్ చైర్మన్ మంద రఘువీర్ బిన్ని,మున్సిపల్ కమిషనర్ రవీందర్‌రెడ్డి, ఏఎఈ వినల్ కుమార్, చంద్రమౌళి నాయక్, మాజీ మార్కెట్ చైర్మెన్ కామెర్ల జానయ్య,కండెల నాగరాజు, లక్ష్మణ్ నాయక్,మహేష్, ప్రదీప్ కుమార్,శ్రీకర్ నాయక్, బౌద్ధ భిక్షులు పాల్గొన్నారు.

నాభిశిల పునర్ ప్రతిష్ఠ

నవతెలంగాణ-నాంపల్లి



మండలంలోని ముష్టిపల్లి గ్రామంలో శుక్రవారం నాభిశిల పునః ప్రతిష్ఠ కార్యక్రమంలో మునుగోడు శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల రైతు బందు సమితి అధ్యక్షులు ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గుమ్మడపు నరసింహారావు, జిల్లా రైతు బందు సమితి సభ్యులు బొల్లంపల్లి వెంకటేశ్వర్లు, ముష్టిపల్లి సర్పంచ్ గుండాల అంజయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కడారి శ్రీశైలంయాదవ్, నడింపల్లి యాదయ్య, బీఆర్ఎస్ పార్టీ నాయకులు శీలం జగన్ మోహన్‌రెడ్డి, బత్తుల విజయ్, తదితరులు పాల్గొన్నారు.

ఆటో యూనియన్ అధ్యక్షుడిగా శంకర్

నవతెలంగాణ-నాంపల్లి



నాంపల్లి - చండూర్ ఆటో యూనియన్ నూతన కమిటీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా మూడవసారి నాంపల్లి శంకర్‌ను శుక్రవారం ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా వీరలాల్, సహాయ కార్యదర్శిగా నరసింహ, మరో 36 మందితో కమిటీ ఎన్నుకున్నారు. ఆటో యూనియన్ కార్మిక సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తున్న సీఐటీయూ అనుబంధ సంఘమైన ఆటో వర్కర్స్ యూనియన్ కమిటీ ఎన్నుకోవడం సంతోషమని ప్రజానాట్యంమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి అన్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులకు కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే కార్మిక ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

వేణుగోపాల స్వామి మాస కల్యాణం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని గోపాలయపల్లి గ్రామంలో గల శ్రీవారిగాల వేణుగోపాల స్వామి దేవస్థానంలో శుక్రవారం శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి వారి మాస కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదానం కార్యక్రమాన్ని గిరిజ అశోక్ స్వామి శివాని దంపతులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి, రాజేశ్వరి, దేవి, ఆలయ అధికారి అంబటి నాగిరెడ్డి, దేవేందర్‌గౌడ్, సుజాత, గోపీనాథ్, మురళి, అనురాధ, శ్రీనివాస్, భవాని, నవీన్, అన్నపూర్ణ, ,సురేష్, చంద్ర, లక్ష్మి ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

పల్లె రవికుమార్‌కు సన్మానం

నవతెలంగాణ-మర్రిగూడ



తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ చైర్మెన్‌గా ఎన్నికైన పల్లె రవికుమార్‌ను శుక్రవారం మర్రిగూడ మండలానికి చెందిన గీత కార్మిక సంఘం నాయకులు హైద్రాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్, పందుల రాములుగౌడ్, పందుల యాదగిరిగౌడ్, కొంపల్లి నాగరాజు, వెంకటేష్, యాదయ్యగౌడ్, జానీ, తదితరులు పాల్గొన్నారు.

స్మశానంలో క్రీడా మైదానం

నవతెలంగాణ-చండూర్



తెలంగాణ ప్రభుత్వం ప్రతి గ్రామంలో క్రీడామైదానం ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వ ఖాళీ స్థలాలను ఎంపిక చేయాలని అధికారులకు సూచించగా గట్టుప్పల్ మండలంలోని తెరాట్ పల్లి గ్రామంలో మాత్రం అధికారులు ఒక అడుగు ముందుకు వేశారు. ఎక్కడైతే ఏంది కొంత ఖాళీ స్థలం ఉందిగా అని ఏకంగా స్మశానంలోనే క్రీడమైదానని ఏర్పాటు చేశారు. గోరీల మధ్య కొంత ఖాళీ స్థలం ఉండడంతో ఆ స్థలం ముందర తెలంగాణ క్రీడమైదానం అంటూ బోర్డు ఏర్పాటు చేశారు. అయితే అటుగా పొయోటోలు ఉండరు వచ్చేటోళ్లు లేరు. తప్పనిసరిగా ప్రతి గ్రామంలో క్రీడా మైదానం ఏర్పాటు చేయాలని ఆదేశాన్ని ఇక్కడి అధికారులు తూచతప్పకుండా పాటించారు. కానీ అసలు మైదానం ఏర్పాటు ప్రాధాన్యతను మాత్రం మరిచారు. ఎంపీడీవో యాకూబ్‌నాయక్‌ను వివరణ అడగా అప్పుడు స్థలం లేకపోవడంతో అందులో ఉన్న స్థలంలో మైదానాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ మైదానాన్ని మరొక చోట స్కూల్లోకి మారుస్తామని తెలిపారు. క్రీడా మైదానం పేరు మీద ఎన్ని డబ్బులు డ్రా చేశారు, ప్రజాధనాన్ని ఎంత వృధా చేశారనేది తేలాల్సి ఉంది.

ధాన్యాన్ని త్వరగా దిగుమతి చేసుకోవాలి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

రైస్ మిల్లర్లు ధాన్యాన్ని త్వరగా దిగుమతి చేసుకోవాలని అదనపు కలెక్టర్ భాస్కరరావు మిల్లర్లను ఆదేశించారు. శుక్రవారం నల్లగొండ పట్టణంలోని సుమాంజలి, గౌతమి రైస్ మిల్లులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు ధాన్యాన్ని తక్కువగా దిగుమతి చేసుకున్న మిల్లర్లు అందరూ కూడా వేగవంతంగా ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యాన్ని తక్కువగా దిగుమతి చేసుకున్న మిల్లులకు ధాన్యాన్ని తరలించాలని సూచించారు. వర్షం వచ్చే అవకాశం ఉన్నందున కొనుగోలు నిర్వాహకులు ఇన్చార్జీలు ధ్యానము తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు ఏపీఎంలు, సూపర్వైజర్లు విధిగా సెంటర్లను తనిఖీ చేయాలని ఆదేశించారు. ఈ తనిఖీ లో అదనపు కలెక్టర్ వెంట డిఎస్ఓ వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

జేపీఎస్‌లను క్రమబద్ధీకరించాలి



నవతెలంగాణ-నిడమనూరు

తెలంగాణ ప్రభుత్వం జూనియర్ పంచాయతి సెక్రటరీలను తక్షణమే క్రమబద్ధీకరించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ముందు నిరవధిక సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ సెక్రటరీలకు సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందుకూరి కోటేష్‌తో కలిసి ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. కార్యదర్శుల సకల సేవలను ప్రభుత్వం ఉపయోగించుకుంటూ వారి పట్ల సవతి తల్లి ప్రేమ కనబరుస్తుందన్నారు. ముగిసిన ప్రొబిషన్ పిరియడ్‌ను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఇచ్చిన జీవోకు కట్టుబడి వారిని క్రమబద్ధీకరించి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. ఎనిమిది రోజుల నుంచి నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వం వారిని చర్చలకు పిలువకపోవడం నియంతృత్వానికి నిదర్శనం అన్నారు. తక్షణమే చర్చలకు పిలిచి వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు నర్సిహాచారీ, సుజాత నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మెకు శుక్రవారం ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. జేపీస్, ఓపియస్ ఉద్యోగులకు న్యాయం జరిగే వరకు వారి సమ్మెకు మా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బలగురి శ్రీనివాస్, జాని, సిద్దు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ కలెక్టరేట్ : తమ ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని కోరుతూ జూనియర్, ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న నిరసన కార్యక్రమం శుక్రవారం 8వ రోజుకు చేరింది. జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులు జిల్లా కలెక్టరేట్ వద్దకు తరలివచ్చి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మాట్లాడారు. ఈ దీక్షలో పంచాయతీ కార్యదర్శుల నాయకులు టీ. ఉపేందర్, కే. మధు, బీ. వెంకన్న, జి. స్వీటీ, కే. శైలజ, సిహెచ్. నాగరాజు, కే. ప్రవీణ్, కే. క్రాంతి, వేణు, వినయ్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.



చిట్యాలటౌన్ : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేయాలని చేపట్టిన సమ్మె శుక్రవారం 8వ రోజుకు చేరుకుంది. మండల కేంద్రంలో జూనియర్ పంచాయితీ కార్యదర్శుల నిరసన సమ్మెకు పారిశుధ్య కార్మికులు మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

నకిరేకల్ : పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజేషన్ చేయాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్యదర్శులు నిర్వహిస్తున్న సమ్మెకు మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య శుక్రవారం సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మాజీ వార్డ్ మెంబర్ గునగంటి రాజు గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కొత్తపల్లి సైదులు, మండల నాయకులు మెడబోయిన నాగరాజు, యూత్ కాంగ్రెస్ నకిరేకల్ మండల అధ్యక్షులు నకిరేకంటి శీను, వంటేపాక ప్రసాద్ పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : జూనియర్ పంచాయతి కార్యదర్శుల ను క్రమబద్ధీకరణ చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన సమ్మె శుక్రవారం 8 వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ సమ్మెలో రాంబాబు, ఆంజనేయులు, శామ్యూల్, రమేష్, వెంకన్న, సుమ, శ్వేత, స్వరూప రాణి పాల్గొన్నారు.



కొండామల్లేపల్లి : తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జూనియర్ కార్యదర్శులు చేపట్టినటువంటి సమ్మెలో భాగంగా శుక్రవారం కొండమల్లేపల్లి పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు వంటవార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు జైహింద్, శిరీష, నాగేష్, కోటయ్య, కిరణ్, సత్యనారాయణ, శ్రావణ్, రవి, ధరణి, రేణుక, కిరణ్, శిల్ప, అనిత, సాజియా, శిరీష, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు : జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తమ ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద వంట మార్పు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చిత్రం రమేష్, వెంకటేష్ ,లింగస్వామి ,మణిపాల్ రెడ్డి,మణిపాల్ యాదవ్ ,సునీత ,సరిత సింధు ,మానస ,ప్రవీణ్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

డిండి : జూనియర్ పంచాయితీ సెక్రటరీలు నిర్వహిస్తున్న సమ్మెలో శుక్రవారం 8వ రోజు డిండి మండల బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు ఎలిమినేటి వెంకట్ ద్రావిడ్ పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ దేవరకొండ నియోజకవర్గం మహిళ అధ్యక్షురాలు సహాని, డిండి మండల ఉపాధ్యక్షుడు వింజమూరి సత్యనారాయణ, బీఎస్పీ సీనియర్ నాయకులు ముడి లింగమయ్య, బీఎస్పీ దేవరకొండ నియోజకవర్గం నాయకులు ఎర్ర యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరం తనిఖీ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



మాడుగులపల్లి మండల కేంద్రంలో జెడ్పీ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరాన్ని జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి శుక్రవారం తనిఖీ చేశారు. ప్రతిరోజు సగటున శిబిరానికి ఎంతమంది నేత్ర పరీక్షల కోసం వస్తున్నారు, సరిపడా కంటి అద్దాలు అందుబాటులో ఉన్నాయా, ఈ శిబిరాల ద్వారా ప్రజలు ఇంకా ఎలాంటి సేవలను ఆశిస్తున్నారు తదితర వివరాల గురించి సిబ్బందిని ఆరా తీశారు. ఏప్రిల్ 28 న ప్రారంభమైన కంటి వెలుగు శిబిరం మే 12 వరకు కొనసాగుతుందనీ, ఇప్పటి వరకు 5 రోజుల్లో 939 మందికి పరీక్షలు నిర్వహించినట్లు వైద్యాధికారి కలెక్టర్‌కు వివరించారు. ఎలాంటి పరిమితులు లేకుండా శిబిరాలకు వచ్చిన వారందరికీ మెరుగైన సేవలందించాలని, అవసరమైన వారికి తప్పనిసరిగా కంటి అద్దాలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్దేశిత లక్ష్యానికి మించి కంటి పరీక్షలు నిర్వహించాలని, శిబిరాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకునేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి డాక్టర్ శ్రీనివాస్, వైద్య సిబ్బంది ఉన్నారు.

పబ్లిక్ స్కూల్‌లో ప్రవేశాల ఎంపిక

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ప్రవేశాలు కల్పించేందుకు శుక్రవారం సాంఘిక సంక్షేమశాఖ కార్యాలయంలో డ్రా పద్ధతిలో ముగ్గురు విద్యార్థులను ఎంపిక చేశారు. తల్లిదండ్రుల సమక్షంలో జరిగిన డ్రాలో ఎంపికైన విద్యార్థులు హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో ప్రవేశాలు పొందనున్నారు.



మున్సిపల్ ఆదేశాలు బేఖతార్

నవతెలంగాణ-చండూర్

స్థానిక గుండ్రపల్లి క్రాస్ రోడ్‌లో నిర్మిస్తున్న విగ్రహాలకు ఎలాంటి అనుమతి లేకుండా ఉండడంతో మున్సిపల్ అధికారులు గమనించి విగ్రహాలకు నోటీసులు అంటించారు. అయినప్పటికీ గురువారం మరో విగ్రహానికి శంకుస్థాపన చేసి దిమ్మె నిర్మించారు. మున్సిపల్ నోటీసులు అంటించినప్పటికీ కూడా మరో విగ్రహం ఏర్పాటు చేయడం ఏందని ప్రజలు చర్చించుకుంటున్నారు. అంటే మున్సిపల్ అధికారులు జారీ చేసిన నోటీసులు బేకేతార్‌గా అనిపిచ్చాయనే గుసగుసలు వినిపిస్తున్నాయి. సోషల్ మీడియా గ్రూపులలో మేమేం తక్కువ ఉన్నామా అంటూ, మరికొందరు మాకుల పెద్దమనిషి, నాయకుడని విగ్రహం ఏర్పాటు చేస్తామని మరికొందరు వాట్సాప్ గ్రూప్‌లలో హల్చల్ చేస్తున్నారు. చండూరులో ఏం జరుగుతుందని ఆసక్తిగా జనం చూస్తున్నారు. ఈ చండూరుకి ఏమైంది....చండూరులో విగ్రహాల ఏర్పాటుకు గేట్లు వదిలారు అంటూ ప్రజలు మాట్లాడుకుంటున్నారు. అధికారులు మాత్రం ఏం పట్టనట్లుగా చోద్యం చూస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇక ఈ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందో లేదో వేచిచూడాలి.